

నిజాన్ని నిర్భయంగా రాసే పత్రిక

22 ND ANNIVERSARY

నేటిధాత్రి®

తెలుగు వార్త పత్రిక

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

శనివారం 07-11-2026 పేజీలు : 08 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 22 సంచిక : 193 రూ॥ 6.00



హరీష్ మీద యుద్ధమా! కాంగ్రెస్‌కు సాధ్యమా?

హరీష్ మూలాలు ఉద్యమ మర్రి ఊడలు... వాటిని తెంపడం, నరకడం అసాధ్యం!

హరీష్ రాజకీయం పిల్లల మర్రి లాంటి ఊడలు

జనం గుండెల్లో నిండిన అనుబంధాలు

- అన్నా అంటే పలుకుతాడు... ఆపదలో ఆదుకుంటాడు.
- తెలిసి తెలిసి హరీష్ మీద యుద్ధమంటే మహా భారతమే!
- ఉద్యమ కాలంలోనే ప్రజలకు అండగా నిలిచిన నాయకుడు హరీష్.
- ప్రభుత్వంలో ప్రజలకు ఎన్నో సేవలు చేసిన నాయకుడు.
- సిద్దిపేట ను సుందరంగా తీర్చి దిద్దిన పాలకుడు.
- దేశంలో వున్న అనేక రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిన ప్రగతి దారుడు.
- ఎప్పుడూ ఏదో ఒక రాష్ట్రం నుంచి అనేక బృందాలు వచ్చి చూసిన ప్రగతి దారులు.



- అభివృద్ధి కి నిలువెత్తు సాక్ష్యంగా సిద్దిపేటను నిలిపారు.
- సిద్దిపేట హరీష్ ను వదులుకోదు..హరీష్ ను ఎదుర్కోవడం అంత సాధ్యమయ్యే పని కాదు.







గెలిచేది ఎప్పుడు హరీష్ సైన్యమే.. విజయం హరీష్ సొంతమే

- 50 ఏళ్ల లో సిద్దిపేట గడ్డమీద కాంగ్రెస్ జెండా ఎగిరింది లేదు!
- నాడు కేసీఆర్ ను ఎదిరించి నిలిచిన వారు లేరు!
- నేడు హరీష్ మీద నిలబడేంత స్థాయి ఏ కాంగ్రెస్ నాయకుడికి లేదు.
- రాజకీయంగా పోటీలో నిలబడాలనేదే తప్ప కొట్లాడే శక్తి ఎవరికీ లేదు.
- అంత లా ప్రజల గుండెల్లో నిండిన ఏకైక నాయకుడు హరీష్.
- తెల్లారి లేస్తే ప్రజలు, ప్రజలు అని తిరిగే హరీష్ ను ఎవరు వదులుకుంటారు.
- హరీష్ మాటల నాయకుడు కాదు, చేతల పాలకుడు.
- ప్రజలను కడుపులో పెట్టుకొని చూసుకునే సేవకుడు.
- అలాంటి నాయకుడు ముందు కాంగ్రెస్ కుప్పి గంతులు సాధ్యం కాదు.
- హరీష్ లాంటి నాయకుడు తయారు కావాలంటే రాత్రికి రాత్రి కాలేరు.
- అటు ఉద్యమ కాలంలో, ఇటు పాలనలో ప్రజలే శ్వాసగా హరీష్ సాగుతున్నారు.

హైదరాబాద్, నేటిధాత్రి:

హరీష్‌రావు అంటే తెలంగాణ ఉద్యమ రాజకీయ పోరాట యోధుడు. కేసిఆర్ తర్వాత వినిపించే మొదటిపేరు. అలాంటి నాయకుడిని రాజకీయంగా ఎదుర్కొవడం అంటే పోచమ్మ గుడి ముందు పొట్టేలుతో పోట్లాట పెట్టుకున్నట్లే! గడచిన యాభై ఏళ్లుగా సిద్దిపేట గడ్డ మీద కాంగ్రెస్ జెండా ఎగరాలంటేనే భయపడింది. మరో ఇరవై ఏళ్ల వరకు ఆ అవకాశం వస్తుందా? రాదా? అనేది కూడా చెప్పలేని బలవంతుడు హరీష్‌రావు వున్నారు. ఆయన మీద పోటీ చేయాలంటేనే నాయకులు ముందుకు వచ్చేందుకు గత ఇరవైఐదేళ్లుగా ఎవరూ ముందకు రావడం లేదు. తూతూ మంత్రంగా రాజకీయ పార్టీల నుంచి నామ్‌కే వాస్తే అభ్యర్థులుగా బరిలో నిలుస్తారు. అలాంటి వారిలో హరీష్‌రావుకు ఎదురుగా నిలబడిన వారిలో ఏ ఒక్కరికీ డిపాజిట్ కూడా దక్కలేని ఎన్నికలు మన కళ్ల ముందే వున్నాయి. లక్షాఇరవై వేల మెజార్టీతో తన మెజార్టీని పెంచుకుంటూ ప్రజల గుండెల్లో మరింత పదిలమౌతూ హరీష్ రావు గెలుస్తూ వస్తున్నారు. అలాంటి హరీష్‌రావు ఇలాకాలో కాంగ్రెస్ కథన బేరీ మోగించడంటే సింహ ముందు జింక పల్లి ఫూటు ఊదినట్లే లెక్క. ఎందుకంటే హరీష్‌రావు అనే నాయకుడికి ప్రజలే సిద్దిపేటను కంచుకోట చేశారు. నాయకుడిగా హరీష్‌రావుకు సిద్దిపేట నియోకజవర్గ ప్రజలే కంచుకోటగా నిలుస్తూ వస్తున్నారు. ఆ కంచుకోటను బద్దలు కొట్టడం అంటే ఇప్పట్లో సాధ్యమయ్యేదికాదు. సిద్దిపేటలో బలమైన పునాదులు కేసిఆర్ తీస్తే, వాటి మీద కేసిఆర్ అనే బలమైన కోటను నిర్మాణం చేసిన పాలకుడు హరీష్‌రావు. అలా సిద్దిపేట అంటే హరీష్‌రావు, హరీష్‌రావు అంటే సిద్దిపేటగా మారి చరిత్రలో ఇంత ప్రజాభిమానం సొంతం చేసుకున్న నాయకుల్లో హరీష్‌రావు ముందు వరుసలో వుంటారు. అలాంటి హరీష్‌రావు ఉద్యమ మూలాలు మర్రి

08 లో



నిజాన్ని నిర్భయంగా రాసే పత్రిక

22ND ANNIVERSARY వసంతాల అక్షరోదయం 2004-2026

నేటిధాత్రి®

తెలుగు వార్త పత్రిక



శనివారం 07-11-2026 పేజీలు : 08 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 193 రూ॥ 6.00











తుమ్మిడిహెట్టిపై రేవంత్ బృందం దౌత్యవిజయం



ఛీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888

ఫడ్నవిస్ సూత్రప్రాయ అంగీకారం వెనుక రేవంత్ బలమైన వ్యూహం

రాజకీయ, మానవీక కోణాలను వివరించడంలో రేవంత్ సక్సెస్

- బీఆర్ఎస్ కాళేశ్వరం ప్రచారానికి కౌంటర్‌గా తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు
- ఆదిలాబాద్ సహా ఉత్తరతెలంగాణలో బీఆర్ఎస్‌ను దెబ్బకొట్టే వ్యూహం
- కాంగ్రెస్ హయాంలో ప్రాజెక్టు పనులు చాలావరకు పూర్తయితేనే లాభం
- లేకపోతే కాంగ్రెస్ వ్యూహం దెబ్బతినక తప్పదు
- ఏడాదిలోగా కాళేశ్వరం మరమ్మతులు పూర్తిచేయాలన్న లక్ష్యం
- తుమ్మిడిహెట్టి లేటయినా, కాళేశ్వరం పూర్తిచేశామని చెప్పుకోవచ్చు
- వ్యూహం కరెక్ట్...ఇక ఆచరణే ఆలస్యం!



హైదరాబాద్, ,నేటిధాత్రి:

ప్రాణహిత నదిపై ప్రతిపాదించిన తుమ్మిడిహెట్టి బ్యారేజీ ఎత్తును 152 మీటర్లకు పెంచాలన్న తెలంగాణ ప్రభుత్వ ప్రతిపాదనకు మహారాష్ట్ర ప్రభుత్వం సూత్రప్రాయంగా అంగీకరించింది. దశా బ్దాలుగా నలుగుతున్న అంతర్రాష్ట్ర జల వివాదాన్ని పరిష్కరించే దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ముంబై వేదికగా జరిపిన చర్చలు విజయవంతమయ్యాయి.మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్‌తో కాంగ్రెస్ ప్రభుత్వ ఉన్నత స్థాయి ప్రతినిధి బృందం జరిపిన ఈ భేటీ, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా గిరిజన ప్రాంతాల సాగు, తాగునీటి అవసరాల సాధనలో ఒక చారిత్రాత్మక ముందడుగుగా నిలిచింది.గత ప్రభుత్వం 2016లో కేవలం 148 మీటర్ల ఎత్తుకే పరిమితం చేస్తూ మహారాష్ట్రతో ఒప్పందం చేసుకోవడం వల్ల తెలంగాణకు ఆశించిన స్థాయిలో గ్రావిటీ ద్వారా నీటిని తరలించే అవకాశం లేకుండా పోయింది. అయితే, అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ప్రాజెక్టును ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. ఎలాంటి పంపింగ్ అవసరం లేకుండా, కేవలం గురుత్వాకర్షణ (గ్రావిటీ) శక్తితోనే ఉత్తర తెలంగాణకు గరిష్ఠ నీటిని తరలించాలనే పట్టుదలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేరుగా రంగంలోకి దిగారు.మహారాష్ట్రకు ముంపు నష్టం జరగకుండా, ఆ రాష్ట్ర నిబంధనల ప్రకారమే అవసరమైన భూములకు పూర్తి నష్టపరిహారం చెల్లించేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా ఉందని ప్రకటించి కాంగ్రెస్ ప్రభుత్వం తన చిత్తశుద్ధిని చాటుకుంది. ఈ వ్యూ హాత్మక దౌత్యం వల్ల మహారాష్ట్ర ప్రభుత్వం సైతం మెట్టుదిగి, ఎత్తు పెంపు ప్రతిపాదనపై సాంకేతిక సాధ్యాసాధ్యాలు, ముంపు ప్రభావాలను పరిశీలించేందుకు ఇరు రాష్ట్రాల నీటిపారుదల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీల ఆధ్వర్యంలో ఒక జాయింట్ కమిటీ (ఉమ్మడి సాంకేతిక కమిటీ) ఏర్పాటుకు ఆమోదం తెలిపింది.

పెద్దమొత్తంలో విద్యుత్ ఆదా

తెలంగాణ ఇంజనీర్లు మరియు పుణె సంస్థ జరిపిన ప్రాథమిక అధ్యయనాల ప్రకారం ప్రాజెక్టుకు సంబంధించిన కీలక గణాంకాలీవిధంగా వున్నాయి. బ్యారేజీ ఎత్తు (ఎఫ్ఆర్ఎల్) గత ప్రభుత్వ హయాం (బీఆర్ఎస్)లో ప్రతిపాదించింది 148 మీటర్లు కాగా, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపాదించిన ఎత్తు 152 మీటర్లు. బీఆర్ఎస్ ప్రభుత్వ ప్రతిపాదిత లక్ష్యానికి తక్కువగా పరిమితమైన నీటి లభ్యత అవకాశముం డగా, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ ప్రతిపాదనల ప్రకారం 60 నుంచి 180 టీఎంసీల నీటిని యెల్లంపల్లికి తరలించవచ్చు. గత ప్రభుత్వ ప్రతిపాదన ప్రకారం ఆదిలా బాద్ జిల్లాలో తక్కువ విస్తీర్ణానికే నీటి లభ్యత వుండేది. కానీ రేవంత్ ప్రభుత్వ ప్రతిపాదన ప్రకా రం రెండులక్షల ఎకరాలకు సాగునీరందుతుంది. ఇక విద్యుత్ ఖర్చుల విషయానికి వస్తే బీఆర్ఎస్ ప్రతిపాదన వల్ల పంపింగ్ చేయడానికి విద్యుత్ ఖర్చు చాలా ఎక్కువ వుండేది. కానీ రేవంత్ ప్రభుత్వం గ్రావిటీ ద్వారా నీటిని తరలించడానికి ప్రతిపాదించడంతో పెద్దమొత్తంలో విద్యుత్ ఖర్చు ఆదా అవుతుంది. ఒకవేళ ప్రాజెక్టును 150 మీటర్ల ఎత్తుతో నిర్మిస్తే మొత్తం 1,706 హెక్టార్ల నదీ గర్భం ముంపునకు గురవుతుంది. ఇందులో తెలంగాణలో 450 హెక్టార్లు, మహారాష్ట్రలో 1,256 హెక్టార్లు (చాప్రాల ఎకో సెన్సిటివ్ జోన్‌లో 382 హెక్టార్లతో సహా) ఉంటాయి. ఇందుకోసం 413 హెక్టార్ల అదనపు భూమిని సేకరించాల్సి ఉంటుంది. అదే 152 మీటర్ల ఎత్తున నిర్మిస్తే మొత్తం 2,156 హెక్టార్ల నదీ గర్భం ముంపునకు గురవుతుంది. ఇందులో తెలంగాణ పరిధిలో 556 హెక్టార్లు, మహారాష్ట్ర పరిధిలో 1,600 హెక్టార్లు (చాప్రాల జోన్‌లో 545 హెక్టార్లు) ఉంటాయి. దీని కొరకు 1,174 హెక్టార్ల భూమిని సేకరించాల్సి ఉంటుందని అంచనా.

ఆదిలాబాద్ జిల్లాకు ప్రయోజనం

ఈ ప్రాజెక్టు ద్వారా విద్యుత్ ఖర్చులను ఆదా చేస్తూ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని వెనుకబడిన గిరిజన ప్రాంతాలకు శాశ్వతంగా సాగు, తాగునీరు అందించవచ్చని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా నిరూపించారు. ఐదు దశాబ్దాలుగా (1975 నాటి జలగం వెంగళరావు– ఎస్.బి.చవాన్ ఒప్పందం నుండి) పెండింగ్‌లో ఉన్న ఈ సమస్యను కాంగ్రెస్ ప్రభుత్వం సుహృద్భావ వాతావరణంలో త్వరితగతిన ఒక కొలిక్కి తీసుకురావడం తెలంగాణ ప్ర యోజనాల పరంగా మైలురాయిగా భావించవచ్చు.

తుమ్మిడిహెట్టి వద్ద నీటి లభ్యతపై బీఆర్ఎస్ (నాటి టీఆర్ఎస్) చేస్తున్న వాదనలను తిరస్కరిస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వం అక్కడే ప్రాజెక్టు నిర్మాణానికి మొగ్గు చూపడం వెనుక స్పష్టమైన ఆర్థిక, సాంకేతిక మరియు రాజకీయ వ్యూహాలు ఉన్నాయి.బీఆర్ఎస్ ప్రభుత్వం చెప్పినట్లు అక్కడ నీరు లేదనేది వాస్తవం కాదని కాంగ్రెస్ వాదిస్తోంది. కేంద్ర జల సంఘం లెక్కల ప్రకారం 75% విశ్వసనీయత ఆధారంగా తుమ్మిడిహెట్టి వద్ద 165 టీఎంసీల నీటి లభ్యత ఉందని అధికారిక నివేదికలు స్పష్టం చేస్తున్నాయని కాంగ్రెస్ మరియు కొందరు నిపుణులు (ఉదాహరణకు వేదిరే శ్రీరామ్ వంటి నిపుణుల సాక్ష్యాల ప్రకారం) పేర్కొంటున్నారు. బీఆర్ఎస్ తన స్వయంకృత రీడిజైనింగ్‌ను సమర్థించుకోవడానికే నీటి లభ్యత తక్కువని తప్పుదు ప్రచారం చేసిందని కాంగ్రెస్ ఆరోపిస్తోంది.కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన ఉద్దేశం ఉత్తర తెలంగాణకు ఉచితంగా/తక్కువ ఖర్చుతో నీరందించడం. మేడిగడ్డ వద్ద నీటిని ఎత్తిపోయడానికి (లిఫ్ట్ చేయడానికి) ప్రతి ఏటా వేల కోట్ల రూపాయల విద్యుత్ బిల్లులు ప్రభుత్వానికి భారం అవుతున్నాయి. బ్యారేజీ ఎత్తును 152 మీటర్లకు పెం చడం ద్వారా దాదాపు 80 నుండి 160 టీఎంసీల నీటిని కేవలం గ్రావిటీ (గురుత్వాకర్షణ శక్తి) ద్వారానే ఎల్లంపల్లికి తరలించవచ్చని, దీనివల్ల మోటర్ల అవసరం లేకుండా భారీగా ప్రభుత్వధనం ఆదా అవుతుందని కాంగ్రెస్ గట్టిగా నమ్ముతోంది.బీఆర్ఎస్ హయాంలో నిర్మించిన కాళేశ్వ రం ప్రాజెక్టులోని మేడిగడ్డ బ్యారేజ్ కుంగిపోవడం, పిల్లర్లు దెబ్బతినడంతో ఆ ప్రాజెక్టు భద్రత మరియు డిజైన్లపై కాంగ్రెస్ తీవ్ర విమర్శలు గుప్పించింది. మేడిగడ్డపైనే పూర్తిగా ఆధారపడటం ప్రమాదకరమని భావించిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం, ఉత్తర తెలంగాణ (ముఖ్యంగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా) సాగునీటి అవసరాలకు తుమ్మిడిహెట్టిని ఒక సురక్షితమైన మరియు శాశ్వత ప్రత్యా మ్నాయంగా మార్చాలని నిర్ణయించుకుంది.

బీఆర్ఎస్‌పై ఎదురుదాడి

గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం మహారాష్ట్ర ముంపు అభ్యంతరాలకు లంగిపోయి ఎత్తును 148 మీటర్లకు తగ్గించుకుందని కాంగ్రెస్ విమర్శిస్తోం ది. కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం మహారాష్ట్రలోని ముంపు భూములకు అక్కడి నిబంధనల ప్రకారమే పూర్తి నష్టపరిహారం చెల్లించడానికి సిద్ధమని ప్రకటించి, దౌత్యపరంగా విజయం సాధించింది. తద్వారా 152 మీటర్ల ఎత్తుతో ప్రాజెక్టు నిర్మించి ఆదిలాబాద్ రైతులకు పూర్తి స్థాయిలో న్యాయం చేయవచ్చని కాంగ్రెస్ నిరూపించదలచు కుంది.బీఆర్ఎస్ వాదన కేవలం లిఫ్ట్ ఇరిగేషన్ కాంట్రాక్టులను, కాళేశ్వరం రీడిజైనింగ్‌ను సమ ర్థించుకోవడానికేనని కాంగ్రెస్ అభిప్రాయం. తక్కువ వ్యయంతో, సహజ సిద్ధమైన గ్రావిటీ ద్వారా ఎక్కువ నీటిని సాధించడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం తుమ్మిడిహెట్టి ప్రాజెక్టుకు అత్యధిక ప్రాధాన్యతనిస్తోంది.

ఇరు రాష్ట్రాల మధ్య ఒప్పందం కుదిరి, అన్నీ సక్రమంగా జరిగి, అవసరమైన అన్ని రకాల తుది అనుమతులు లభించిన తర్వాత ఈ ప్రాజెక్టు పూర్తి కావడానికి కనీసం 3 నుండి 5 సంవత్సరాల సమయం పట్టవచ్చని నీటిపారుదల రంగానికి చెందిన ఇంజనీరింగ్ నిపుణులు అంచనా వేస్తు న్నారు.అయితే, ఈ కాలపరిమితి లోపు ప్రాజెక్టు పూర్తి కావడానికి క్రింది అనుకూల మరియు సవాలుతో కూడిన సాంకేతిక అంశాలు ఉన్నాయి. గతంలో (ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో) ప్రాణహిత–చేవెళ్ల పథకం కింద ఈ ప్రాజెక్టు కోసం దాదాపు రూ. 11,000 కోట్లు ఖర్చు చేశారు. ఇందులో భాగంగా 71.5 కిలోమీటర్ల మేర ప్రధాన కాలువ నిర్మాణం, అలాగే రెండు ప్రధాన అక్విడెక్టుల పనులు 70% వరకు ఇప్పటికే పూర్తయి సిద్ధంగా ఉండటం ఒక సానుకూలాంశం. ప్రస్తుత ప్రతిపాదన ప్రకారం పాత కాల్వల నెట్‌వర్క్‌ను వాడుకుంటూ, బొగ్గు గనులున్న ప్రాంతాలను తప్పిస్తూ సుందిళ్ల బ్యారేజీ లేదా యెల్లంపల్లికి నేరుగా అనుసంధానించేలా కొత్త రూట్‌ను సిద్ధం చేస్తున్నారు. దీనివల్ల నిర్మాణ ప్రక్రియ మరింత సులభం కానుంది.

కాలపరిమితిని సవాలు చేసే అంశాలు

ప్రస్తుతం ఇరు రాష్ట్రాల సీఎంల భేటీ తర్వాత సంయుక్త సాంకేతిక కమిటీ ఏర్పాటయింది. ఈ కమిటీ ముంపు ప్రభావం, భూసేకరణ మరియు సాంకేతిక సాధ్యాసాధ్యాలపై నివేదిక ఇవ్వడానికి కొన్ని నెలల సమయం పడుతుంది.బ్యారేజీ ఎత్తును 152 మీటర్లకు పెంచడం వల్ల మహారాష్ట్ర లోని చాప్రాల వైల్డ్‌లైఫ్ శాంక్చురీ (ఎకో సెన్సిటివ్ జోన్) పరిధిలో సుమారు 545 హెక్టార్ల అటవీ భూమి ముంపునకు గురవుతుంది. కేంద్ర అటవీ, పర్యావరణ శాఖల నుండి ఈ జోన్‌కు సం బంధించిన ప్రత్యేక క్లియరెన్స్ పొందడం అత్యంత కీలకం మరియు దీనికి కొంత సమయం పడుతుంది. మహారాష్ట్ర పరిధిలో

04 లో

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి,చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి





Revanth's team achieves a diplomatic breakthrough regarding Tummidihetti.

A robust strategy by Revanth lies behind Fadnavis's in-principle agreement.

- **Revanth succeeds in articulating both the political and humani tarian dimensions of the project.**
- **The Tummidihetti project serves as a counter to the BRS party's narrative on Kaleshwaram.**
- **A strategic move designed to weaken the BRS in Adilabad and the broader North Telangana region.**
- **Success hinges on completing a significant portion of the project during the Congress party's tenure.**
- **Failure to do so would inevitably undermine the Congress party's strategy.**
- **The objective is to complete repairs on the Kaleshwaram project within a year.**
- **Even if Tummidihetti faces delays, the government can still claim credit for completing Kaleshwaram.**
- **The strategy is sound—now, all that remains is its execution!**

NetiDhathri , Hyderabad :

The Maharashtra government has given its in-principle approval to the Telangana government's proposal to increase the height of the Tummidihetti barrage—planned on the Pranhita River—to 152 meters. The discussions held in Mumbai—led by Chief Minister Revanth Reddy and Irrigation Minister Uttam Kumar Reddy on behalf of the Congress government—to resolve a long-standing, decades-old interstate water dispute have proven successful. This high-level meeting between the Congress government's delegation and Maharashtra Chief Minister Devendra Fadnavis marks a historic step toward addressing the irrigation and drinking water needs of the tribal regions in the undivided Adilabad district. Under an agreement reached by the previous administration in 2016, the project height was limited to just 148 meters, which prevented Telangana from transporting water via gravity to the extent required. Upon assuming power, the Congress government prioritized this project; Chief Minister Revanth Reddy personally intervened, driven by the firm resolve to ensure that the maximum possible volume of water reaches northern Telangana solely through gravity, eliminating the need for energy-intensive pumping. The Congress government further demonstrated its sincerity by declaring its readiness to provide full compensation for any land acquired—in strict adherence to Maharashtra's regulations—while ensuring that the state of Maharashtra faces no adverse impact from submergence. As a result of this strategic diplomacy, the Maharashtra government also softened its stance and agreed to the formation of a joint committee—comprising the Principal Secretaries of the Irrigation Departments of both states—to examine the technical feasibility of the proposal to increase the height, as well as the potential impact of submergence.

Significant Savings in Electricity Costs

According to preliminary studies conducted by engineers from Telangana and an organization based in Pune, the key statistics for the project are as follows: The Full Reservoir Level (FRL) of the barrage was proposed at 148 meters during the tenure of the previous government (BRS), whereas the current Congress government has proposed an FRL of 152 meters. While the BRS government's proposal would have limited water availability, the current Congress government's proposal allows for the diversion of 60 to 180 TMC of water to Yellampalli. The previous government's plan would have provided irrigation to a smaller area in the Adilabad district, whereas the proposal by the Revanth Reddy-led government would provide irrigation to two lakh acres. Regarding electricity costs, the BRS proposal would have incurred significantly higher expenses for pumping water; however, since the Revanth government's proposal focuses on transporting water via gravity, a substantial amount of electricity expenditure will be saved. If the project is constructed with an FRL of 150 meters, a total of 1,706 hectares of the riverbed would be submerged—comprising 450 hectares in Telangana and 1,256 hectares in Maharashtra (including 382 hectares within the Chaprala Eco-Sensitive Zone). For this, an additional 413 hectares of land would need to be acquired. If constructed at a height of 152 meters, a total of 2,156 hectares of the riverbed would be submerged—comprising 556 hectares within Telangana and 1,600 hectares within Maharashtra (including 545 hectares in the Chaprala zone). It is estimated that 1,174 hectares of land would need to be acquired for this purpose.

Benefits for Adilabad District

Through a PowerPoint presentation, Minister Uttam Kumar Reddy demonstrated that this project could provide a permanent solution for irrigation and drinking water needs in the backward tribal areas of the undivided Adilabad district, while also saving on electricity costs. The fact that the Congress government has swiftly brought this long-pending issue—stalled for five decades, ever since the 1975 agreement between Jalagam Vengala Rao and S.B. Chavan—to a resolution in a cordial atmosphere, marks a significant milestone for the interests of Telangana.

The Congress government's decision to favor the construction of the project at Tummidihetti—contrary to the claims made by the BRS (formerly TRS) regarding the lack of water availability at that site—is backed by clear economic, technical, and political strategies. The Congress maintains that the BRS government's assertion that there is no water available at that location is, in fact, incorrect. According to the Congress party and certain experts—such as Vedire Sriram—official reports from the Central Water Commission (CWC) indicate that 165 TMC of water is available at Tummidihetti (based on 75% dependability). The Congress alleges that the BRS party propagated a false narrative about low water availability solely to justify its own redesigning of the project. The primary objective of the Congress government is to provide water to Northern Telangana at little to no cost. Currently, the government incurs a burden of thousands of crores of rupees annually in electricity bills for lifting water at Medigadda. The Congress firmly believes that by increasing the barrage height to 152 meters, approximately 80 to 160 TMC of water could be diverted to Yellampalli via gravity alone, thereby eliminating the need for motor-driven pumps and resulting in significant savings of public funds. Furthermore, following the sinking of the Medigadda barrage—a component of the Kaleshwaram project constructed during the BRS regime—and the damage to its pillars, the Congress has leveled sharp criticism regarding the safety and design of the project. Believing that relying entirely on Medigadda is risky, the Revanth Reddy government has decided to develop Tummidihetti as a secure and permanent alternative to meet the irrigation needs of northern Telangana—specifically the undivided Adilabad district.

Counter-attack on BRS

The Congress party criticizes the previous BRS government for yielding to Maharashtra's concerns regarding submergence and reducing the project height to 148 meters. In contrast, the current Congress government has achieved a diplomatic breakthrough by announcing its readiness to provide full compensation for the submerged lands in Maharashtra, in accordance with that state's regulations. By doing so, the Congress aims to demonstrate that the project can be constructed at a height of 152 meters, thereby ensuring full justice for the farmers of Adilabad. The Congress asserts that the BRS's arguments are merely an attempt to justify its lift irrigation contracts and the redesigning of the Kaleshwaram project. The Congress government is prioritizing the Tummidihetti project, with the objective of securing a larger volume of water at a lower cost through natural gravity-based flow.

Irrigation experts estimate that, provided an agreement is reached between the two states and all necessary final clearances are obtained, the project could take anywhere from 3 to 5 years to complete. However, the realization of the project within this timeframe depends on several technical factors—some favorable and others presenting significant challenges. It is worth noting that approximately ¹ 11,000 crore had previously been spent on this project under the Pranhita-Chevella scheme (during the era of undivided Andhra Pradesh). A positive aspect is that the construction of a 71.5-kilometer main canal, along with two major aqueducts, is already 70% complete. Under the current proposal, a new route is being planned—utilizing the existing canal network while bypassing coal-mining areas—to establish a direct connection to either the Sundilla Barrage or the Yellampalli project. This approach is expected to simplify the construction process.

Factors Affecting the Timeline

Following a meeting between the Chief Ministers of the two states, a joint technical committee has been formed. This committee will require several months to submit a report covering the impact of submergence, land acquisition, and technical feasibility. Increasing the barrage height to 152 meters would result in the submergence of approximately 545 hectares of forest land within the eco-sensitive zone of the Chaprala Wildlife Sanctuary in Maharashtra. Obtaining specific clearance for this zone from the Union Ministry of Environment, Forest and Climate Change is critical and will be a time-consuming process. Furthermore, the acquisition of an additional 1,174 hectares of land in Maharashtra—which would be submerged—must be carried out smoothly, ensuring that the affected farmers receive full compensation. The Congress-led government has accelerated the preparation of the Detailed Project Report (DPR) for this project. Since a significant portion of the canal work has already been completed on the ground, the construction of the barrage could be finished within 3 to 4 years—provided that inter-state clearances are obtained and funds are released expeditiously—thereby enabling the provision of water to northern Telangana.

Estimated Cost of Barrage Construction

According to preliminary reports, the government estimates that the construction of the Thummidihetti barrage—a critical component of the project—will cost approximately ¹ 5,373 crore. A Detailed Project Report (DPR) is currently being prepared by consultancies for the barrage, which is to be built at the confluence of the Wardha and Wainganga rivers and is designed to divert between 80 and 160 TMC of water. Discussions within political and technical circles suggest that the entire connectivity project—including the barrage and the infrastructure required to transport water to Sundilla or Yellampalli via a suitable alignment that avoids submergence—could cost anywhere between ¹ 12,000 crore and ¹ 25,000 crore. State Irrigation Minister Uttam Kumar Reddy has clarified that there is no shortage of funds for the Thummidihetti project. The government has allocated a substantial budget of ¹ 25,000 crore to the state's irrigation sector for the current financial year. Consequently, the government has announced that once the final technical agreement with Maharashtra is concluded, funds will be released in a phased manner from this allocation to commence work on the barrage. The primary reason the Congress government believes this project can be completed at a lower cost is that approximately ¹ 11,000 crore had already been spent under the Pranhita-Chevella scheme during the era of undivided Andhra Pradesh. Through this, the construction of 71.5 kilometers of the main canal was largely completed. To ensure this previous investment does not go to waste, the government anticipates that a new budget will be required only for the construction of the barrage and compensation for additional land acquisition. While the Congress government has estimated an initial cost of ¹ 5,373 crore for the barrage construction, it intends to cover the budget required for the entire network connectivity from the ¹ 25,000 crore allocated to the State Irrigation Department.

Kaleshwaram Project Works in the Second Week of November

The Congress government is moving forward with distinct strategies for the Tummidihetti and Kaleshwaram projects. Irrigation Minister Uttam Kumar Reddy has officially announced that comprehensive restoration work on the damaged Medigadda, Annaram, and Sundilla barrages will commence in the second week of November. The government has set a clear deadline to complete all repairs on these three barrages and bring them back into operation by June 2027 (before the onset of the monsoon season). Following the recommendations of the National Dam Safety Authority (NDSA), designs have been prepared—with an estimated cost of approximately ¹ 2,100 crore—to strengthen the foundations of the barrages and construct diaphragm walls on both the upstream and downstream sides. According to the government's perspective, the Tummidihetti and Kaleshwaram (Medigadda) projects are not alternatives to each other; they serve different scopes. The Congress party has prioritized the Tummidihetti project as a strategic initiative to provide irrigation water—via gravity and at a lower cost—to the upland tribal regions within the undivided Adilabad district. Meanwhile, the Medigadda (Kaleshwaram) barrage system remains crucial for meeting the large-scale irrigation requirements of other districts in northern and central Telangana (such as Karimnagar, Warangal, Medak, and Nalgonda) and for replenishing groundwater levels. The government has stated that while it will investigate the construction flaws and corruption associated with the Kaleshwaram project, it will only store water once the safety of the barrages is fully assured. It has clarified that storing water prematurely, without obtaining the necessary safety clearances, could pose a significant risk; therefore, restoration works are being carried out in accordance with a technical roadmap.In essence, the Tummidihetti project is an additional strategy introduced by the Congress government to serve the interests of the farming community in Adilabad. At the same time, the government's current plan is not to shut down the Kaleshwaram project (Medigadda) entirely, but rather to complete repairs at a cost of ¹ 2,100 crore and resume its operations by 2027.

Revanth's Team and Their Diplomatic Strategy

Previously, the primary objection from Maharashtra concerned the issue of lands that would be submerged. However, the Revanth Reddy-led government provided a clear assurance that Telangana is prepared to pay full and optimal compensation to the affected farmers in Maharashtra, in strict accordance with that state's own land acquisition regulations. This commitment served as the key factor in shifting Maharashtra's stance. Minister Uttam Kumar Reddy presented a comprehensive technical briefing to the Maharashtra government, demonstrating that a "gravity-based" system—which eliminates the need for power-intensive water-lifting motors—would be mutually beneficial for both states. He provided technical proof that this system is only feasible if the water level is maintained at 152 meters. From both a political and humanitarian perspective, Revanth Reddy emphasized that the Tummidihetti project would not only benefit Telangana but also foster the socio-economic development of the underdeveloped, tribal-inhabited border regions of Maharashtra, while strengthening the harmonious relationship between the two states. Furthermore, Revanth Reddy had previously met with the Union Minister for Jal Shakti in Delhi, requesting the Centre's mediation to resolve this inter-state dispute. Following these strategic moves, Devendra Fadnavis finally responded, indicating a willingness to reconsider the matter—provided that the increase in water levels would not cause any harm to the people of Maharashtra—and consented to the formation of a joint technical committee comprising senior officials from both states.

A Counter-Strategy to BRS's Campaign

Analysts view the proposal to revive the Tummidihetti project as a potent political counter-strategy by the Congress against the BRS, which has long touted the Kaleshwaram project as its greatest achievement. The BRS party had promoted Kaleshwaram on an international stage, hailing it as an engineering marvel and a "boon" for Telangana. However, following the sinking of pillars at the Medigadda barrage—a key component of the Kaleshwaram project—and subsequent allegations of corruption, the Congress has transformed the issue into a political weapon. The core of the Congress's strategy is to diminish the BRS's standing in the public eye by arguing that the party abandoned a gravity-based project (Tummidihetti)—which would not have required power-intensive pumping—in favor of Kaleshwaram, a project that incurs thousands of crores in electricity costs, allegedly to serve the interests of contractors. The original Pranhita-Chevella scheme, designed during the tenure of former Chief Minister Y.S. Rajasekhara Reddy (with a height of 152 meters at Tummidihetti), was far more advantageous. The Congress alleges that the BRS government, failing to stand its ground against Maharashtra, compromised by agreeing to a height of 148 meters—a move that, according to the party, has done a grave injustice to the farmers of Adilabad. The Congress party is asserting that by successfully persuading the Maharashtra government to allow an assessment for a 152-meter height for the Tummidihetti barrage, it has gained the upper hand over the BRS. Northern Telangana districts—such as the undivided Adilabad, Karimnagar, and Nizamabad—were once strongholds of the BRS. Chief Minister Revanth Reddy aims to cement the Congress party's political grip on these regions by highlighting the failures of the Kaleshwaram project and fostering a sentiment that it is the Congress government—not the BRS—that has delivered genuine benefits to the farmers of Adilabad through the Tummidihetti project. Regardless of the technical debates surrounding water availability or the costs associated with submergence, the Congress is strategically using this project as a powerful counter. By positioning its own "gravity-based irrigation" model (Tummidihetti) as an alternative to the BRS's "lift irrigation" model (Kaleshwaram), the Congress seeks to diminish the political mileage the BRS has long enjoyed.

Revanth's Alternative Strategy

The Revanth Reddy government has heavily publicized the progress achieved during its visit to Mumbai. Consequently, if no visible progress on the barrage construction is seen over the next five years, the public may perceive the initiative as merely an "election stunt" or a "political diversion." For farmers in the undivided Adilabad district—who have been awaiting irrigation facilities for decades—this agreement has raised significant hopes. Should these hopes go unfulfilled, the resulting disappointment could turn into sentiment against the Congress government. Anticipating this risk, the Revanth Reddy administration is employing a dual strategy. While continuing the joint committee process for the Tummidihetti project, the government has also set an official deadline of 2027 to complete repairs on the Kaleshwaram (Medigadda) project at a cost of Rs 2,100 crore. The plan is that even if the Tummidihetti project faces delays due to technical reasons, the government can leverage the restoration of Kaleshwaram to sustain its political standing. Ultimately, however, for the Congress government to retain the political mileage gained from the Tummidihetti initiative, it is crucial that the construction of the barrage reaches at least its final stages during their tenure.









తుమ్మిడిహెట్టిపై రేవంత్ బృందం దౌత్యవిజయం



మొదటి పేజీ తరువాయి

కాలపరిమితిని సవాలు చేసే అంశాలు

ప్రస్తుతం ఇరు రాష్ట్రాల సీఎంల భేటీ తర్వాత సంయుక్త సాంకేతిక కమిటీ ఏర్పాటయింది. ఈ కమిటీ ముంపు ప్రభావం, భూసేకరణ మరియు సాంకేతిక సాధ్యాసాధ్యాలపై నివేదిక ఇవ్వడానికి కొన్ని నెలల సమయం పడుతుంది.బ్యారేజీ ఎత్తును 152 మీటర్లకు పెంచడం వల్ల మహారాష్ట్ర లోని చాప్రాల వైల్డ్‌లైఫ్ శాంక్చురీ (ఎకో సెన్సిటివ్ జోన్) పరిధిలో సుమారు 545 హెక్టార్ల అటవీ భూమి ముంపునకు గురవుతుంది. కేంద్ర అటవీ, పర్యావరణ శాఖల నుండి ఈ జోన్‌కు సం బంధించిన ప్రత్యేక క్లియరెన్స్ పొందడం అత్యంత కీలకం మరియు దీనికి కొంత సమయం పడుతుంది. మహారాష్ట్ర పరిధిలో ముంపునకు గురయ్యే దాదాపు 1,174 హెక్టార్ల అదనపు భూమిని సేకరించి, అక్కడి రైతులకు పూర్తి నష్టపరిహారం చెల్లించే ప్రక్రియ సజావుగా సాగాల్సి ఉంటుం ది.కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ప్రాజెక్టుకు సంబంధించిన సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్) తయారీని వేగవంతం చేసింది. క్షేత్రస్థాయిలో కాలువ పనులు ఇప్పటికే చాలా వరకు జరిగి ఉండటం వల్ల, అంతర్రాష్ట్ర అనుమతులు మరియు నిధుల విడుదల వేగంగా జరిగితే 3 నుండి 4 ఏళ్లలోనే బ్యారేజీ నిర్మాణాన్ని పూర్తి చేసి ఉత్తర తెలంగాణకు నీరందించే అవకాశం ఉంది.

బ్యారేజీ నిర్మాణ వ్యయం అంచనా

ప్రాజెక్టులో అత్యంత కీలకమైన తుమ్మిడిహెట్టి బ్యారేజీ నిర్మాణానికి సంబంధించి ప్రాథమిక నివేదికల ప్రకారం సుమారు రూ. 5,373 కోట్లు వ్యయం కాగలదని ప్రభుత్వం అంచనా వేసింది.వార్ధా – వెయిన్‌గంగ నదులు కలిసే చోట నిర్మించే బ్యారేజీ ద్వారా కనీసం 80 నుండి 160 టీఎంసీల నీటిని మళ్లించేలా సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్) కన్సల్టెన్సీల ద్వారా కసరత్తు జరుగుతోంది. ముంపు లేని ప్రాంతంలో లేదా అనుకూలమైన అలైన్‌మెంట్‌తో నీటిని సుందిళ్ల లేదా ఎల్లంపల్లికి తరలించే మొత్తం అనుసంధాన ప్రక్రియకు (బ్యారేజీతో కలిపి) దాదాపు రూ. 12,000 కోట్ల నుండి రూ. 25,000 కోట్ల వరకు మొత్తం వ్యయం అయ్యే అవకాశం ఉందని రాజకీయ మరి యు సాంకేతిక వర్గాల చర్చల్లో వ్యక్తమవుతోంది. రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేసిన ప్రకారం, తుమ్మిడిహెట్టి ప్రాజెక్టుకు ఎలాంటి నిధుల కొరత లేదు.ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి గాను రాష్ట్ర సాగునీటి (ఇరిగేషన్) రంగానికి ప్రభుత్వం రూ. 25,000 కోట్ల భారీ బడ్జెట్‌ను కేటాయించింది. అందువల్ల, మహారాష్ట్రతో తుది సాంకేతిక ఒప్పందం పూర్తయిన వెంటనే బ్యారేజీ పనులకు ఈ నిధుల నుండి క్రమంగా విడుదల చేస్తామని ప్రభుత్వం ప్రకటిం చింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ప్రాజెక్టును తక్కువ వ్యయంతో పూర్తి చేయగలమని నమ్మడానికి ప్రధాన కారణం...ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హయాంలోనే ప్రాణహిత–చేవెళ్ల పథకం కింద ఇప్పటికే దాదాపు రూ. 11,000 కోట్లు ఖర్చు చేశారు.దీని ద్వారా 71.5 కిలోమీటర్ల మేర ప్రధాన కాలువ పనులు దాదాపు పూర్తయ్యాయి. ఆ పాత పెట్టుబడి వృథా కాకుండా, కేవలం బ్యారేజీ నిర్మాణ వ్యయం మరియు అదనపు భూసేకరణ పరిహారానికే కొత్త బడ్జెట్ అవసరమవుతుందని ప్రభు త్వం భావిస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వం బ్యారేజ్ నిర్మాణానికి ప్రాథమికంగా రూ. 5,373 కోట్లు అంచనా వేయగా, మొత్తం నెట్‌వర్క్ అనుసంధానానికి అవసరమైన బడ్జెట్‌ను రాష్ట్ర ఇరిగేషన్ శాఖకు కేటాయించిన రూ. 25,000 కోట్ల నిధుల నుండి సమకూర్చడానికి సిద్ధంగా ఉంది.

నవంబర్ రెండోవారంలో కాళేశ్వరం ప్రాజెక్టు పనులు

కాంగ్రెస్ ప్రభుత్వం తుమ్మిడిహెట్టి, కాళేశ్వరం ప్రాజెక్టులపై భిన్న వ్యూహాలతో ముందుకెళుతోంది.దెబ్బతిన్న మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల సమగ్ర పునరుద్ధరణ పనులను నవంబర్ రెండో వారంలో ప్రారంభించ నున్నట్లు నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారికంగా ప్రకటించారు. 2027 జూన్ నాటికి (వర్షాకాలం లోపు) ఈ మూడు బ్యారేజీల మరమ్మతులను పూర్తిగా పూర్తి చేసి, వాటిని తిరిగి కార్యాచరణలోకి తీసుకురావాలని ప్రభుత్వం స్పష్టమైన గడువును నిర్దేశించుకుంది. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (ఎన్‌ఎస్‌డీఏ) సూచనల మేరకు బ్యారేజీల పునాదులను పటిష్ఠం చేయడం, ఎగువ–దిగువ భాగాల్లో డయాఫ్రం వాల్స్ నిర్మించడం వంటి పనుల కోసం సుమారు ?2,100 కోట్ల అంచనా వ్యయంతో డిజైన్లు సిద్ధం చేశారు. ప్రభుత్వ ఆలోచన ప్రకారం తుమ్మిడిహెట్టి మరియు కాళేశ్వరం (మేడిగడ్డ) ఒకదానికి ఒకటి ప్రత్యా మ్నాయాలు కావు, రెండింటి పరిధి వేర్వేరు. కేవలం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని గిరిజన ప్రాంతాల ఎగువ భూములకు తక్కువ ఖర్చుతో, గ్రావిటీ ద్వారా సాగునీరు అందించడానికి తు మ్మిడిహెట్టి ప్రాజెక్టును కాంగ్రెస్ ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. మిగతా ఉత్తర మరియు మధ్య తెలంగాణ జిల్లాల (కరీంనగర్, వరంగల్, మెదక్, నల్గొండ తదితర) భారీ సాగునీటి అవసరాలకు,భూగర్భ జలాల పెంపునకు మేడిగడ్డ బ్యారేజీ (కాళేశ్వరం) వ్యవస్థే కీలకం. కాళేశ్వరం ప్రాజెక్టు లో జరిగిన నిర్మాణ లోపాలు, అవినీతిపై విచారణ జరుపుతూనే, బ్యారేజీల భద్రతను నిర్ధారించుకున్నాకే నీటిని నిల్వ చేస్తామని ప్రభుత్వం చెబుతోంది. భద్రతా అనుమతులు లేకుండా తొందరపడి నీటిని నిల్వ చేస్తే పెద్ద ప్రమాదం పొంచి ఉంటుందని, అందుకే సాంకేతిక రోడ్‌మ్యాప్ ప్రకా రం పునరుద్ధరణ పనులు చేపడుతున్నామని స్పష్టం చేసింది. మొత్తంమీద చెప్పాలంటే తుమ్మిడి హెట్టి అనేది ఆదిలాబాద్ రైతాంగ ప్రయోజనాల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం తెస్తున్న అదనపు వ్యూహం. అదే సమయంలో, కాళేశ్వరం ప్రాజెక్టును (మేడిగడ్డను) పూర్తిగా మూసివేయకుండా, రూ. 2,100 కోట్లతో మరమ్మతులు పూర్తి చేసి 2027 నాటికి పున్నప్రారంభిం చడమే ప్రభుత్వ ప్రస్తుత ప్రణాళిక.

రేవంత్ బృందం దౌత్యవ్యూహం

గతంలో మహారాష్ట్రలో ముంపు భూముల సమస్యే ప్రధాన అభ్యంతరంగా ఉండేది. అయితే రే వంత్ రెడ్డి ప్రభుత్వం మహారాష్ట్ర భూసేకరణ నిబంధనల ప్రకారమే అక్కడి రైతులకు పూర్తి స్థాయిలో అత్యుత్తమ నష్టపరిహారం చెల్లించడానికి తెలంగాణ సిద్ధంగా ఉందని స్పష్టమైన హామీ ఇచ్చింది. ఇది మహారాష్ట్ర వైఖరి మారడానికి ప్రధాన కారణమైంది.మంత్రి ఉ త్తమ్ కుమార్ రెడ్డి మహారాష్ట్ర ప్రభుత్వానికి ఒక సమగ్రమైన టెక్నికల్ ప్రజెంటేషన్ ఇచ్చారు. మారుతున్న వాతావరణ పరిస్థితులు, మితిమీరిన విద్యుత్ ఖర్చులు, పర్యావరణ సుస్థిరత దృష్ట్యా మోటర్ల అవసరం లేని "గ్రావిటీ (గురుత్వాకర్షణ)" విధానమే రెండు రాష్ట్రాలకు లాభదాయకమని, 152 మీటర్లు ఉంటేనే ఇది సాధ్యమని సాంకేతికంగా నిరూపించారు. తుమ్మిడిహెట్టి కేవలం తెలంగాణకే కాకుండా, సరిహద్దుల్లో ఉన్న మహారాష్ట్రలోని వెనుకబడిన గిరిజన ప్రాంతాల సామాజిక, ఆర్థికాభివృద్ధికి మరియు ఇరు రాష్ట్రాల సజావుగా ఉండే బంధానికి దోహదపడుతుందని రేవంత్ రెడ్డి రాజకీయం గా, మానవీయ కోణంలో ఒత్తిడి తెచ్చారు. రేవంత్ రెడ్డి అంతకుముందే ఢిల్లీలో కేంద్ర జలశక్తి మంత్రితో భేటీ అయి, ఈ అంతర్రాష్ట్ర వివాద పరిష్కారానికి కేంద్రం మధ్యవర్తిత్వం వహించాలనికోరారు. ఈ వ్యూహాత్మక ముందడుగుతో దేవేంద్ర ఫడ్నవీస్ ఎట్టకేలకు స్పందించి, ఎత్తు పెంపువల్ల మహారాష్ట్ర ప్రజలకు నష్టం జరగనట్లయితే తాము పున్నపరిశీలించడానికి సిద్ధమేనని ప్రకటించి, ఇరు రాష్ట్రాల ఉన్నతాధికారులతో ఉమ్మడి సాంకేతిక కమిటీ ఏర్పాటుకు ఆమోదం తెలిపారు.

బీఆర్ఎస్ ప్రచారానికి ప్రతి వ్యూహం

రాజకీయ క్షేత్రస్థాయిలో తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు పునరుద్ధరణ అనేది కాళేశ్వరం ప్రాజెక్టును తమ అతిపెద్ద విజయంగా చెప్పుకుంటున్న బీఆర్ఎస్ వ్యూహానికి కాంగ్రెస్ వేసిన బలమైన రాజకీయ ప్రతి–వ్యూహం గానే విశ్లేషకులు భావిస్తున్నారు.బీఆర్ఎస్ పార్టీ కాళేశ్వరం ప్రాజెక్టును ఒక ఇంజనీరింగ్ అద్భుతంగా, తెలంగాణ వరప్రదాయినిగా అంతర్జాతీయ స్థాయిలో ప్రచారం చేసుకుంది.అయితే, కాళేశ్వరంలోని మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్లు కుంగిపోవడం, అవినీతి ఆరోపణలు రావడంతో కాంగ్రెస్ దాన్ని ఒక రాజకీయ అస్త్రంగా మార్చుకుంది. మోటర్ల అవసరం లేని గ్రావిటీ ప్రాజెక్టును (తుమ్మిడిహెట్టి) పక్కనబెట్టి, కేవలం కాంట్రాక్టర్ల ప్రయోజనాల కోసమే వేల కోట్ల విద్యుత్ ఖర్చులతో కూడిన కాళేశ్వరాన్ని తెచ్చారని నిరూపించడం ద్వారా బీఆర్ఎస్ ఘనతను ప్రజల్లో తగ్గించాలనేది కాంగ్రెస్ ప్రధాన వ్యూహం. మాజీ సీఎం వైఎస్ రాజశేఖర రెడ్డి హయాంలో డిజైన్ చేసిన ఒరిజినల్ ప్రణహిత–చేవెళ్ల పథకం (తుమ్మిడిహెట్టి వద్ద 152 మీటర్లు) అత్యంత లాభదాయకమైనది. బీఆర్ఎస్ ప్రభుత్వం మహారాష్ట్రతో పోరాడలేక తగ్గిపోయి 148 మీటర్ల ఎత్తుకు రాజీపడిందని, తద్వారా ఆదిలాబాద్ రైతాంగానికి అన్యాయం చేసిందని కాంగ్రెస్ ఆరోపిస్తోంది. ఇప్పుడు తాము ముంపై వెళ్లి 152 మీటర్ల ఎత్తు పరిశీలనకు మహారాష్ట్రను ఒప్పించి, బీఆర్ఎస్‌పై పైచేయి సాధించామని కాంగ్రెస్ గట్టిగా చెప్పుకుంటోంది. ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్, ని జామాబాద్ వంటి ఉత్తర తెలంగాణ జిల్లాలు ఒకప్పుడు బీఆర్ఎస్‌కు బలమైన కోటలుగా ఉండే వి. కాళేశ్వరం వైఫల్యాలను ఎత్తిచూపు తూ, తుమ్మిడిహెట్టి బ్యారేజీని సాధించడం ద్వారా ఆదిలా బాద్ రైతులకు నిజమైన మేలు చేసింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని సెంటిమెంట్‌ను బలపరచడం ద్వారా ఆ ప్రాంతాల్లో తమ రాజకీయ పట్టును శాశ్వతం చేసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి భావిస్తున్నారు. సాంకేతికంగా నీటి లభ్యత, ముంపు వ్యయాలపై చర్చ ఎలా ఉన్నప్పటికీ.. రాజకీయం గా మాత్రం బీఆర్ఎస్ మార్క్ 'లిఫ్ట్ ఇరిగేషన్' (కాళేశ్వరం) మోడల్‌కు ప్రత్యామ్నాయంగా, కాంగ్రెస్ మార్క్ 'గ్రావిటీ ఇరిగేషన్' (తుమ్మిడిహెట్టి) మోడల్‌ను ప్రొజెక్ట్ చేస్తూ బీఆర్ఎస్ మైలేజ్‌ను తగ్గించడానికే కాంగ్రెస్ ఈ ప్రాజెక్టును ఒక బలమైన కౌంటర్‌గా వాడుకుంటోంది.

TQRCG
మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

రేవంత్ మరో వ్యూహం

రేవంత్ రెడ్డి ప్రభుత్వం ముంపై వెళ్లి సాధించిన ముందడుగును అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ప్రచా రం చేసుకుంది. కాబట్టి, ఈ ఐదేళ్ల కాలంలో బ్యారేజీ పనులు కళ్లారా కనిపించకపోతే, అది కేవలం "ఎన్నికల స్టంట్" లేదా "రాజకీయ డైవర్షన్ పాలిటిక్స్" అని ప్రజలు భావించే అవకాశం ఉంది.దశాబ్దాలుగా సాగునీటి కోసం ఎదురుచూస్తున్న ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా రైతుల్లో ఈ ఒప్పందం పెద్ద ఆశలు రేకెత్తించింది. ఫలితం రాకపోతే ఆ నిరాశ కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరే కంగా మారే ప్రమాదం ఉంది.ఈ ముప్పును ముందే ఊహించే రేవంత్ రెడ్డి ప్రభుత్వం డబుల్ స్ట్రాటజీని అమలు చేస్తోంది. ఒకవైపు తుమ్మిడిహెట్టి జాయింట్ కమిటీ ప్రక్రియను నడుపుతూనే, మరోవైపు రూ. 2,100 కోట్లతో కాళేశ్వరం (మేడిగడ్డ) మరమ్మతు పనులను 2027 నాటికి పూర్తి చేస్తామని అధికారిక గడువు పెట్టింది. దీనివల్ల తుమ్మిడిహెట్టి సాంకేతిక కారణాల వల్ల ఆలస్యమైనా, కాళేశ్వరం పునరుద్ధరణను చూపించి రాజకీయంగా తట్టుకోవచ్చనేది వారి ప్లాన్.ఏది ఏ మైనప్పటికీ, తుమ్మిడిహెట్టిపై తాము పెంచుకున్న పొలిటికల్ మైలేజ్ నిలబడాలంటే కాంగ్రెస్ హయాంలో కనీసం బ్యారేజీ నిర్మాణ పనులైనా తుది దశకు చేరడం అత్యంత కీలకం.

రాజన్న నువ్వు రియల్ హీరో





- ఐదు జీవితాలకు వెలుగులు భార్యకు ప్రేమతో సేవలు
- నేటి సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్న రాజయ్య
- మా నాన్న నిజమైన హీరో అంటున్న ఐదుగురు కూతుళ్లు

పరకాల,నేటిధాత్రి:

కన్నతండ్రి అంటే కుటుంబానికి పెద్దదిక్కు.పిల్లల భవిష్యత్తుకు భరోసా కష్టాలు ఎదురైనప్పుడు కొండంత అండ అయితే కొందరు తండ్రులు తమ బాధ్యతలను నిర్వర్తించడమే కాకుండా,తమ జీవితాన్నే కుటుంబం కోసం అంకితం చేసి సమాజానికి ఆదర్శంగా నిలుస్తారు.అలాంటి అరుదైన వ్యక్తిత్వానికి ప్రతిరూపం రాజయ్య.ఐదుగురు ఆడపిల్లలకు తండ్రిగా,వారి భవిష్యత్తు కోసం ఎన్నో కష్టనష్టాలను ఎదుర్కొని,ఉన్నత చదువులు చదివించి,జీవితంలో స్థిరపడేలా చేసి,అంగరంగ వైభవంగా వివాహాలు జరిపించిన ఆయన ఇప్పుడు అల్జీమర్స్ వ్యాధితో బాధపడుతున్న తన జీవిత భాగస్వామికి కంటికి రెప్పలా సేవలు చేస్తూ నిజమైన ప్రేమకు అర్థం చెబుతున్నారు.



పేదరికం నుంచి ఉద్యోగ జీవితం వరకు

వ్యవసాయ కుటుంబంలో జన్మించిన రాజయ్య చిన్ననాటి నుంచే కఠిక పేదరికాన్ని అనుభవించారు.జీవితంలో ఏదో సాధించాలనే పట్టుదలతో ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొన్నారు. ఈ క్రమంలో వచ్చిన ఉద్యోగ అవకాశాన్ని అందిపుచ్చుకుని 1987 ఫిబ్రవరిలో గోదావరిఖని రన్నింగ్ లైన్‌లో సింగరేణి కార్మికుడిగా ఉద్యోగ జీవితాన్ని ప్రారంభించారు.వివాహం అనంతరం ఐదుగురు ఆడపిల్లలకు తండ్రయ్యారు.అయితే ఐదుగురూ ఆడపిల్లలే వుట్టారనే ఆలోచనతో ఆయన ఎప్పుడూ కుంగిపోలేదు.అబ్బాయిలు లేరనే లోటును ఏనాడూ మనసులో పెట్టుకోలేదు.ఆడపిల్లలైనా,మగపిల్లలైనా సమానమేనని నమ్ముతూ తన ఐదుగురు కూతుళ్లనే ఐదు ప్రపంచాలుగా భావించారు.కుటుంబ బాధ్యతలు,ఉద్యోగ విధులు,ఆర్థిక ఇబ్బందులు ఒకవైపు వెంటాడుతున్నా పిల్లల చదువుల విషయంలో మాత్రం రాజయ్య ఎక్కడా రాజీపడలేదు.తన శక్తికి మించి కష్టపడుతూ ఐదుగురు కూతుళ్లకు ఉన్నత విద్యను అందించారు.వారు జీవితంలో తమ కాళ్లపై తాము నిలబడేలా తీర్చిదిద్దారు.ఒకరి తర్వాత ఒకరుగా తన కూతుళ్ల జీవితాల్లో వెలుగులు నింపుతూ కల్పన–శ్రీనివాస్,కరుణ–బాలకృష్ణ,రమ–శ్రీకాంత్,ఉమ––అశోక్,ఉష–సుమన్‌లకు సంప్రదాయబద్ధంగా,అంగరంగ వైభవంగా వివాహాలు జరిపించారు.తన జీవితంలో ఎదురైన కష్టాలు తన బిడ్డలకు ఎదురుకా కూడదని,తాను అనుభవించిన పేదరికం వారి భవిష్యత్తును ప్రభావితం చేయకూడదని నిరంతరం తపించిన ఆయన, ఐదుగురు కూతుళ్లను ప్రయోజకులుగా తీర్చిదిద్దడమే తన జీవితంలో గొప్ప విజయంగా భావించారు.

పదవీ విరమణ తర్వాత ప్రశాంత జీవితం అనుకున్న వేళ విధి మరో పరీక్ష!

దశాబ్దాల పాటు సింగరేణి సంస్థలో కార్మికుడిగా సేవలందించిన రాజయ్య 2023 ఫిబ్రవరి 23న ఉద్యోగ విరమణ పొందారు.ఇన్నేళ్ల ఉద్యోగ జీవితంలో ఎన్నో కష్టాలు,కుటుంబ బాధ్యతలను మోసిన ఆయనకు ఇప్పుడు కాస్త విశ్రాంతి దొరికిందని భావించారు. కూతుళ్లు,అల్లుళ్లు,మనవళ్లు,మనవరాళ్లతో కలిసి మిగిలిన జీవితాన్ని ప్రశాంతంగా,ఆనందంగా గడపాలని ఆశించారు.కానీ ఆ ఆనందపు క్షణాల్లోనే విధి మరో కఠిన పరీక్ష పెట్టింది.ఆయన జీవిత సహచరిణి అల్జీమర్స్(మతిమరుపు)వ్యాధి బారిన పడినట్లు వైద్యులు నిర్ధారించారు.ఒకప్పుడు కుటుం బాన్ని చక్కగా నడిపిస్తూ,ఐదుగురు కూతుళ్లను పెంచి పెద్ద చేసిన భార్య ఇప్పుడు జ్ఞాపకశక్తి కోల్పోతున్న పరిస్థితి రాజయ్యను కలచివేసింది. అయినప్పటికీ ఆయన ఆత్మస్థైర్యం కోల్పోలేదు. భార్యకు అండగా నిలవాలని నిర్ణయించుకున్నారు.

భార్యకు భర్తగా కాదు... అమ్మలా మారిన రాజయ్య!

ఉద్యోగ విరమణ తర్వాత విశ్రాంతి తీసుకోవాల్సిన వయసులో రాజయ్య తన జీవిత భాగస్వామికి సేవకుడిగా మారారు.అల్జీమర్స్ వ్యాధితో బాధపడుతున్న భార్యకు వైద్యుల సూచనల మేరకు అవసరమైన సంరక్షణ అందిస్తూ,ఆమెను చంటిపాపలా చూసుకుంటున్నారు.ఆమెకు సమయానికి ఆహారం అందించడం,అవసరాలను గమనించడం,ప్రతి చిన్న విషయాన్ని ఓపికగా చూసుకోవడం ఇలా భార్య బాగోగులన్నింటినీ తన బాధ్యతగా స్వీకరించారు.జీవితంలో ఎన్నో సంవత్సరాలు తనతో కలిసి నడిచిన అర్ధాంగి కష్టకాలంలో ఉన్నప్పుడు ఆమెను ఒంటరిగా వదిలేయకుండా, తనకు చేతనైనంత ప్రేమను,భరోసాను అందిస్తున్నారు.వయసు మీద పడుతున్నా,శారీరకంగా ఇబ్బందులు ఎదురైనా భార్యకు సేవ చేయడంలో ఆయన వెనుకడుగు వేయడం లేదు.ఒకప్పుడు ఐదుగురు కూతుళ్లను కంటికి రెప్పలా కాపాడిన ఆ చేతులే ఇప్పుడు తన భార్యను చిన్నపిల్లలా అక్కున చేర్చుకుంటున్నాయి.ఇది కేవలం బాధ్యత మాత్రమే కాదు జీవితాంతం తోడుగా ఉంటానని చేసిన వివాహ ప్రమాణానికి నిలువెత్తు నిదర్శనం.

మా నాన్నే మా నిజమైన హీరో" అంటున్న కూతుళ్లు!

తమ తండ్రి జీవితాన్ని దగ్గరగా చూసిన ఐదుగురు కూతుళ్లు ఆయన త్యాగాన్ని,ప్రేమను,సేవాభావాన్ని గుర్తుచేసుకుంటూ భావోద్వేగానికి గురవుతున్నారు.మా నాన్న మమ్మల్ని ఐదుగురినీ ఆడపిల్లలమని ఎప్పుడూ తక్కువగా చూడలేదు.అబ్బాయిలు లేరనే లోటును ఎప్పుడూ మాకు తెలియనివ్వలేదు.ఎన్నో కష్టాలు ఎదుర్కొని మమ్మల్ని చదివించారు.మా జీవితాలను తీర్చిదిద్దారు. మంచి సంబంధాలు చూసి వివాహాలు జరిపించారు.మా భవిష్యత్తు కోసం తన జీవితాన్నే త్యాగం చేశారు.ఇప్పుడు అమ్మ అనారోగ్యంతో బాధపడుతున్న సమయంలో నాన్న చేస్తున్న సేవలు చూస్తుంటే ఆయనపై మాకు మరింత గౌరవం పెరుగుతోంది.అమ్మను ఎంతో ప్రేమగా,ఓపికగా చూసుకుంటున్నారు.ఆయన పడుతున్న కష్టాన్ని మాటల్లో చెప్పలేం.భార్య పట్ల ఆయన చూపిస్తున్న ప్రేమ,అంకితభావం,నిస్వార్థ సేవ నిజంగా అసాధారణం.మాకు ఆయన తండ్రి మాత్రమే కాదు జీవితంలో ఎలా ఉండాలో నేర్పిన గురువు.ప్రేమ అంటే ఏమిటో బాధ్యత అంటే ఏమిటో తన జీవితంతో చూపిస్తున్న వ్యక్తి.మా నాన్నే మా నిజమైన హీరో ఇలాంటి తండ్రి మాకు దొరకడం మా అదృష్టం అంటూ కూతుళ్లు తమ మనసులోని భావాలను పంచుకుంటున్నారు.

నేటి తరానికి రాజయ్య జీవితం ఒక పాఠం!

ప్రస్తుత సమాజంలో కొడుకు,కూతురు అనే తేడాలు చూపిస్తూ ఆడపిల్లల పట్ల వివక్ష ప్రదర్శించే ఆలోచనలు ఇంకా అక్కడక్కడా కనిపిస్తున్నాయి.మరోవైపు వృద్ధాప్యంలో అనారోగ్యానికి గురైన జీవిత భాగస్వాములను చూసుకోవడం భారంగా భావించే పరిస్థితులూ ఉన్నాయి.ఇలాంటి సమయంలో రాజయ్య జీవితం ప్రతి ఒక్కరికీ ఒక సందేశాన్ని ఇస్తోంది.ఐదుగురు ఆడపిల్లలను కన్నందుకు ఎప్పుడూ బాధపడకుండా,వారిని ఉన్నతంగా తీర్చిదిద్దిన తండ్రిగ జీవిత చరమాంకంలో అనారోగ్యంతో బాధపడుతున్న భార్యకు అండగా నిలిచిన భర్తగా ఆయన వ్యక్తిత్వం ఎంతో ప్రత్యేకమైనది.తండ్రి ప్రేమకు,భర్త బాధ్యతకు,మానవీయ విలువలకు రాజయ్య జీవితం ఒక నిలువెత్తు నిదర్శనం.పిల్లల భవిష్యత్తు కోసం జీవితాన్ని అంకితం చేయడమే కాదు,కష్టకాలంలో జీవిత భాగస్వామిని వదలకుండా కంటికి రెప్పలా చూసుకోవడమే నిజమైన కుటుంబ బంధమని ఆయన తన ఆచరణతో నిరూపిస్తున్నారు.ఐదుగురు కూతుళ్ల జీవితాల్లో వెలుగులు నింపిన తండ్రి ఇప్పుడు తన భార్య జీవితంలో భరోసా వెలుగుగా నిలుస్తున్నారు.అందుకే ఆయన కూతుళ్లకు మాత్రమే కాదు సమాజం మొత్తానికి నిజమైన హీరో రాజయ్య వంటి వ్యక్తుల జీవితాలే నేటి తరానికి స్ఫూర్తి మానవత్వానికి చిరునామా అని చెప్పవచ్చు..

డివైడర్ల మధ్య వేలాడుతున్నవైర్లు

ప్రమాదాలు జరిగేందుకు అవకాశాలు



పరకాల, నేటిధాత్రి:
వరకాల వట్టణంలోని ప్రధాన రహదారిపై డివైడర్ల మధ్య వైర్లు లూస్‌గా మారి అస్తవ్యస్తంగా వేలాడుతున్నాయి. రహదారి మధ్యలో ఉన్న డివైడర్ల వద్ద వైర్లు క్రమవద్ధతిలో లేకుండా వదులుగా ఉండటంతో వాహనదారులు, పాదచారులకు ఇబ్బందులు ఎదురయ్యే పరిస్థితి నెలకొంది.



పలుచోట్ల వైర్లు కిందకు వేలాడుతూ రోడ్డుపైకి విస్తరించేలా ఉండటంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.నిత్యం వందలాది వాహనాలు రాకపోకలు సాగించే ప్రధాన రహదారిపై వైర్లు ఇలా అస్తవ్యస్తంగా వేలాడుతుండటం ఆందోళన కలిగిస్తోంది.ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు,పాదచారులు ఈ ప్రాంతంలో ప్రయాణించేటప్పుడు అప్రమత్తంగా ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది.గాలికి లేదా ఇతర కారణాలతో వైర్లు మరింత కిందకు జారితే వాహనాలకు తగిలి ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.సంబంధిత అధికారులు వెంటనే స్పందించి డివైడర్ల మధ్య వేలాడుతున్న వైర్లను పరిశీలించి,అవి ఏ శాఖకు సంబంధించినవో గుర్తించి క్రమబద్ధీకరించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.వైర్లు రోడ్డుపైకి రాకుండా తగిన చర్యలు చేపట్టి,భవిష్యత్తులో ఎలాంటి ప్రమాదాలు చోటుచేసుకోకుండా చూడాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

మిర్చి పంటలో స్పెక్ట్రా మందు పనితీరుభేష్



సుదర్శన్ కంపెనీ ఏఎస్ఎం కిషోర్ రెడ్డి...

పరకాల, నేటిధాత్రి: పరకాల మండలం వెల్లంపల్లి గ్రామంలో రైతు బొద్ది రెడ్డి రాజేందర్ రెడ్డి సాగు చేస్తున్న 2 ఎకరాల మిర్చి పంటలో సుదర్శన్ కంపెనీకి చెందిన స్పెక్ట్రా మందు పనితీరును పరిశీలించారు.పది రోజుల క్రితం పిచికారీ చేసిన స్పెక్ట్రా మందు పచ్చదోమ, తెల్లదోమ, ముడత, నల్లి, సన్నపురుగు నివారణలో మంచి ఫలితాలు ఇచ్చిందని రైతు తెలిపారు. ఈ సందర్భంగా కంపెనీ ఏఎస్ఎం కిషోర్ రెడ్డి, డీజీఈ కన్నం రాజు ఆధ్వర్యంలో మిర్చి తోటలో ఫీల్డ్ డెమో నిర్వహించారు. రైతు రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ స్పెక్ట్రా మందు పంటలో మంచి ప్రభావం చూపిందని,మిర్చి సాగు చేస్తున్న రైతులు ఈ మందును వినియోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తిరుపతిరెడ్డి,మల్లారెడ్డి,రాజేందర్ సుమారు 30 మంది రైతులు పాల్గొని మందు పనితీరును పరిశీలించారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండండి.

1930 టోల్ ఫ్రీ నెంబర్ కి కాల్ చేయండి.


సర్కిల్ ఇన్స్పెక్టర్ వై,సతీష్.



చిట్యాల, నేటిధాత్రి: సైబర్ క్రైమ్ హెచ్చరిక ఉచిత లింకుల వలలో పడకండి.నాకు నిజంగానే రూ 2,000 వచ్చాయి... మీరు కూడా ట్రై చేయండి!" అంటూ వాట్సాప్ గ్రూపుల్లో గుర్తుతెలియని వ్యక్తుల నుంచి వచ్చే లింకులు పూర్తిగా సైబర్ మోసాలు అని మీ మొబైల్ ఫోన్ లోకి లింకులు వస్తాయి కావున ఇట్లాంటి లింకులు ఎట్లాంటి మెసేజ్లు ఓపెన్ చేయవద్దని జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల సర్కిల్ ఇన్స్పెక్టర్ వై సతీష్ ఒక ప్రకటనలో తెలిపారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోసం జరిగే తీరు: వివరించారు,ఉచిత రీఛార్జ్, ప్రభుత్వ పథకాల డబ్బులు, లాటరీ లేదా బోనస్ పేరిట అనుమానాస్పద లింకులు పంపుతారు.ఆ లింక్ క్లిక్ చేయగానే మీ మొబైల్‌లోని వ్యక్తిగత డేటా హ్యాక్ అయ్యే ప్రమాదం ఉంది.ఓటీపీ లేదా బ్యాంక్ వివరాలు సేకరించి మీ ఖాతాలోని సొమ్మును క్షణాల్లో ఖాళీ చేస్తారు. కావున జాగ్రత్తగా ఉండాలని

అలాగే తీసుకోవాల్సిన జాగ్రత్తలు: అనుమానాస్పద లింకులపై క్లిక్ చేయవద్దు: . బజ్జి, ఎక్స్ వై జెడ్ టాప్, వంటి అపరిచిత డొమైన్లతో వచ్చే లింకులను అస్సలు నమ్మకండి.వాటిని ఫార్వర్డ్ చేయవద్దు నిజం నిర్ధారించుకోకుండా ఇలాంటి మెసేజ్‌లను ఇతర గ్రూపులకు లేదా మిత్రులకు షేర్ చేయకండి.వ్యక్తిగత వివరాలు గోప్యంగా ఉంచండి:లి బ్యాంక్ ఖాతా వివరాలు, పిన్ పాస్‌వర్డ్‌లు, ఓటీపీ ఎవరితోనూ పంచుకోవద్దు.అవసరం లేని సమయం లో మీ మొబైల్ ఇంటర్నెట్ ఆఫ్ చేసుకోండి అని ఒకవేళ మీరు సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930 టోల్ ఫ్రీ నంబర్‌కు కాల్ చేయండి లేదా డబ్బూ డబ్బూ డబ్బూ.సైబర్ క్రైమ్. గోవి. ఇన్ లో ఫిర్యాదు నమోదు చేయండి.అని అన్నారు,

ఆకాశంలో ఇంద్రధనస్సు



నెక్కొండ ప్రజలను మైమరిపించిన ఆకాశంలో అద్భుతం

నెక్కొండ, నేటిధాత్రి: గత కొద్ది రోజులుగా తుఫాన్ ప్రభావంతో కురుస్తున్న వర్షాలు సమయంలో శుక్రవారం సాయంత్రం మూడున్నర గంటలకు ఒకపక్క ఎండ కాస్తు మరోపక్క నల్లటి కారు మబ్బులు కమ్ముకొని ఆ మబ్బులలో ఇంద్రధనస్సు ఏర్పడడంతో నెక్కొండ ప్రజలు ఒక్కసారిగా ఆకాశం వైపు చూస్తూ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఆకాశంలో ఎంత అద్భుతం అంటూ ఇటు ఎండ అటు వానతో వానలో తడుస్తూ ఆనందాన్ని పంచుకున్నారు.

పేదింటి ఆడబిడ్డ పెళ్లికి - ఉప్పల వెంకటేష్ అన్న ఆర్థిక సహాయం.

కల్వకుర్తి, నేటిధాత్రి:



కల్వకుర్తి నియోజకవర్గంలోని వెల్దండ మండలం, కుప్పగండ్ల గ్రామానికి చెందిన జిల్లెల్ల మేఘన ణ/ఠా శ్రీను యాదవ్ అమ్మాయి పెళ్లి పెట్టుకోవడం జరిగింది.ఆడబిడ్డ పెళ్లి అనేసరికి ఆర్థిక ఇబ్బందులతోసతమతమవుతున్న శ్రీను యాదవ్ గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకుల ద్వారా రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ ని సంప్రదించగా పేదింటి ఆడబిడ్డ వివాహానికి తన వంతుగా 20,000/- వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని పెళ్లి ఖర్చులకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ముక్తల శేఖర్, హజిలాపూర్ సర్పంచ్ సిద్ధమోని రమేష్ గౌడ్,మాజీ ఎంపీటీసీ బాలకిష్టయ్య గౌడ్,బాలకృష్ణ,రామకృష్ణ, వెంకటయ్య గౌడ్,పారేష్, అబ్బాస్,జగన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పంట నష్టం అంచనా వేయండి.. రైతులను ఆదుకోండి!

200 ఎకరాల్లో ఎండిన వరి పంట..

రైతులకు ఎకరాకు రూ.30 వేల పరిహారం ఇవ్వాలి!

భూపాలపల్లిని కరువు జిల్లా గా ప్రకటించాలి

సీపీఐ రాష్ట్ర పిలుపు మేరకు క్షేత్రస్థాయిలో పంటల పరిశీలన

ఈ నెల 10న కలెక్టరేట్ ఎదుట భారీ ధర్నా:

సీపీఐ జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్



భూపాలపల్లి, నేటిధాత్రి: ఎల్ నినో ప్రభావంతో వర్షాభావం, తీవ్ర ఎండలు, భూగర్భ జలాలు అడుగంటడం, సాగునీరు అందకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, ఎండిపోయిన పంటలకు ప్రభుత్వం తక్షణమే నష్టపరిహారం అందించాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ డిమాండ్ చేశారు.సీపీఐ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా కరువు పరిస్థితులను పరిశీలించి, రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే కార్యక్రమంలో భాగంగా గురువారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా గుర్రంపేట గ్రామంలో ఎండిపోయిన వరి పంటలను సీపీఐ బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా కొరిమి రాజ్ కుమార్ మాట్లాడుతూ.. గుర్రంపేట గ్రామంలోనే సుమారు 200 ఎకరాల్లో వరి పంట పూర్తిగా ఎండిపోయి రైతులకు తీవ్ర నష్టం వాటిల్లిందని ఆవేదన వ్యక్తం చేశారు.ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు కురవకపోవడం, ఎండ తీవ్రత పెరగడం, భూగర్భ జలాలు అడుగంటడంతో పంటలు ఎండిపోయే దుస్థితి ఏర్పడిందన్నారు. గ్రామాల్లోని చెరువుల్లో నీరు ఉన్నప్పటికీ రైతులకు సాగునీరు అందించలేని పరిస్థితి నెలకొందని విమర్శించారు. మరోవైపు గ్రామాల్లో తాగునీటి సమస్య కూడా తీవ్రంగా మారుతోందని ఆందోళన వ్యక్తం చేశారు.పంటలు నష్టపోయిన వరి రైతులకు ఎకరాకు రూ.30 వేల చొప్పున, పత్తి, కూరగాయలు తదితర పంటలు నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.50 వేల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే ప్రత్యేక సర్వే నిర్వహించి పంట నష్టాన్ని అంచనా వేయాలన్నారు. సాగునీరు అందించలేని పరిస్థితుల్లో రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని స్పష్టం చేశారు.జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో కాళేశ్వరం ప్రాజెక్టు ఉన్నప్పటికీ స్థానిక రైతులకు సాగునీరు అందని దుస్థితి నెలకొందని అన్నారు. సాగునీటి సౌకర్యం కల్పించలేని పరిస్థితుల్లో రైతులు పంటలు నష్టపోతుంటే ప్రభుత్వం పట్టించుకోకపోవడం అన్యాయమన్నారు. కరువు పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని భూపాలపల్లి మండలంతో పాటు జిల్లాలోని కరువు ప్రభావిత ప్రాంతాలను కరువు మండలాలుగా ప్రకటించాలని కోరారు.జిల్లాలోని భూపాలపల్లి మండలంతో పాటు రేగొండ, మొగుళ్లపల్లి, కాటారం తదితర మండలాల్లో సీపీఐ బృందం పర్యటించి పంట నష్టాలను పరిశీలిస్తుందని తెలిపారు. ఈ నెల 10న జిల్లా కలెక్టర్‌ను కలిసి రైతుల సమస్యలపై వినతిపత్రం సమర్పించడంతో పాటు కలెక్టరేట్ ఎదుట భారీ ధర్నా నిర్వహించనున్నట్లు వెల్లడించారు. క్షేత్రస్థాయిలో పరిశీలించిన పంట నష్టం వివరాలను నివేదిక రూపంలో కలెక్టర్‌కు అందించి, బాధిత రైతులకు తక్షణమే పరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తామని తెలిపారు.జిల్లాలోని రైతులందరూ ఈ నెల 10న నిర్వహించే ధర్నాలో పాల్గొని తమ హక్కుల సాధన కోసం ఐక్యంగా పోరాడాలని కొరిమి రాజ్ కుమార్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శిలు గురిజాల సుధాకర్ రెడ్డి, పైండ్ల శాంతి కుమార్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి మామిడాల సమ్మిరెడ్డి, మండల కార్యదర్శి కుడుదుల వెంకటేష్, సొతుకు.ప్రవీణ్ కుమార్, నూకల చంద్రమౌళి,వేముల శ్రీకాంత్, నేరెళ్ల జోసెఫ్, ఎండి కాజా మార్క రాజన్న పేరుమండ్ల సమ్మయ్య పబ్బోజు రఘుపతి ఎండి అజ్మత్ ఎల్కతుర్తి మొగిలి రాపర్తి శంకర్ బాలాజీ రాజీర్ బాలాజీ సమ్మయ్య గొర్రెపల్లి సుధాకర్ గుర్రం తిరుపతి పాకే సమ్మయ్య మార్క భాస్కర్, గుంటి కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు

ఎన్ హెచ్ ఎం ఉద్యోగుల సమస్యలు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి

బీఆర్ఎస్ పార్టీ మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు డిమాండ్

భూపాలపల్లి, నేటిధాత్రి:



భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ముందు ఎన్ హెచ్ ఎం ఉద్యోగులు 25 రోజులుగా సమ్మె చేయడం జరుగుతుంది ఈ సమ్మెకు మద్దతుగా బీఆర్ఎస్ పార్టీ మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు సమ్మెలో పాల్గొని ఉద్యోగులకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్ హెచ్ ఎం ఉద్యోగులు న్యాయమైన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఉద్యోగులను వర్మినెంట్ చేసి సమస్యలు పరిష్కరించాలి 25 రోజులుగా ఉద్యోగులు సమ్మె చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం స్థానిక ఎమ్మెల్యే సీఎం రేవంత్ రెడ్డి గాని స్పందించకపోవడం సిగ్గుచేటు ప్రజా ప్రభుత్వం అని గొప్పలు చెప్తున్నారు కానీ ఉద్యోగులు తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని 25 రోజులుగా సమ్మె చేస్తున్న ప్రజా ప్రభుత్వం పట్టించుకోకుండా వారి సమస్యలను పరిష్కరించడంలో విఫలమైంది ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని మేము డిమాండ్ చేస్తున్నామని వారు అన్నారు. ఎన్నో సంవత్సరాలుగా ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్న ఎన్ హెచ్ ఎం ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని కోరారు. 25 రోజులుగా ఉద్యోగులు తమ కుటుంబాలను సైతం పక్కనపెట్టి న్యాయమైన హక్కుల కోసం శాంతియుతంగా పోరాటం కొనసాగిస్తున్నారని ఎన్. హెచ్.ఎం జేఏసీ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ హెచ్ ఎం జేఏసీ జిల్లా అధ్యక్షులు బడితల రమేష్, ప్రధాన కార్యదర్శి మధు, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్, ఉపాధ్యక్షులు రఘురాం, అడ్వైజర్స్ శ్రీనివాస్, ప్రభాకర్, డిస్టిక్ కోఆర్డినేటర్ ప్రవీణ్, జగదీష్, మీడియా ఇంచార్జ్ రాజు, డాక్టర్స్ ఏఎన్ఎంఎస్ స్టాఫ్ నర్స్, ఫార్మసీ ఆఫీసర్స్ కాంటినెంట్ వర్కర్స్ పాల్గొన్నారు..

తెలంగాణ ఉద్యమకారులను ప్రభుత్వం గుర్తించి ఆదుకోవాలి

ఉమ్మడి పరకాల మండల కమిటీ ఎన్నిక

పరకాల, నేటిధాత్రి:



తెలంగాణ ఉద్యమకారులను ప్రభుత్వం వెంటనే గుర్తించి వారి కుటుంబాలను ఆదుకోవాలని తెలంగాణ ఉద్యమకారుల నాయకులు డిమాండ్ చేశారు.
తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక రాష్ట్ర చైర్మన్ గుడిమల్ల రవికుమార్ ఆదేశాల మేరకు జనగామ జిల్లాలో ఆత్మహత్య చేసుకున్న ఉద్యమకారుడు లక్ష్మణ్ గౌడ్ చిత్రపటానికి నివాళులర్పించారు.అనంతరం ఉమ్మడి పరకాల మండల కమిటీని ప్రకటించారు.
మండల అధ్యక్షుడిగా దామెర మొగిలి, ప్రధాన కార్యదర్శులుగా అంకేశ్వరపు రమేష్, బండ సాంబయ్య,గౌరవ అధ్యక్షులుగా చాడ రవీందర్ రెడ్డి,ఆరే సాంబరెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా దామెర మొగిలి మాట్లాడుతూ తెలంగాణ సాధన కోసం కుటుంబాలను సైతం పక్కనపెట్టి ఉద్యమం చేసిన ఉద్యమకారులకు స్వరాష్ట్రంలో గుర్తింపు లేకపోవడం బాధాకరమన్నారు.ప్రభుత్వం ఇప్పటికైనా ఉద్యమకారులను గుర్తించి వారి కుటుంబాలను ఆదుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో కంచ రమేష్,దేవుని సతీష్,పిల్లల అనిల్,బోళ్ళ శ్రీను,భోగం వెంకటేశ్వర్లు,కోరం శ్రీనివాస్ రెడ్డి,లాండిక శ్రీనివాస్,మచ్చ రవీందర్,మంచోజుల రవీంద్ర చారి,జంగిలి గంగాధర్,మోడే మల్లయ్య,ఎండి రఫీ,గుడికందుల రవి,పెగడ శంకర్,లింగం కుమారస్వామి,శనిగరం భద్రయ్య,బండ శ్రీనివాస్,సిలువేరు రాజయ్య,జంపయ్య,శనిగరం కృష్ణంరాజు,ఎక్కటి కరుణాకర్ రెడ్డి,దాసి సదానందం,దారా బిక్షపతి,ఎండి ముస్తఫా,కొనమాల పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆరుతడి పంటల వైపు అడుగులెయ్యాలి.

ప్రొఫెసర్ జలపతిరావు

తెలుగు అకాడమీ చైర్మన్: ప్రొఫెసర్ వెంకటనారాయణ

ఎనుమాముల, నేటిధాత్రి:



ఎల్ నినో వల్ల ప్రపంచవ్యాప్తంగా ప్రకృతిలో అనేక మార్పులు జరిగాయని ఈ ప్రభావం వ్యవసాయ రంగంపై కూడా ఉందని వ్యవసాయ శాస్త్రవేత్త ప్రొఫెసర్ జలపతిరావు అన్నారు. ఈరోజు నగరంలోని అబ్బని కుంట లో ఉన్న తెలంగాణ రైతు సంఘం కార్యాలయంలో
ఆ సంఘం నాయకులు రాష్ట్రస్థాయి వర్క్ షాప్ ను నిర్వహించారు.
ఈ వర్క్ షాప్ కార్యక్రమానికి తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ సోమిడి శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా వచ్చిన ప్రొఫెసర్ జలపతిరావు మాట్లాడుతూ వాతావరణ మార్పులకు అనుగుణంగా పంటల మార్పిడి చేయాలని జనుము, మినుములు, తెల్ల నువ్వులు తదితర పంటలు పండించుకోవాలని తక్కువ కాలంలో ఎక్కువ లాభాలు ఉంటాయన్నారు. రోజురోజుకు భూగర్భ జలాలు తగ్గుతాయని వరి మొక్కజొన్న పంటలు వేయడం వల్ల ఆఖరి దశలో నీరు అందక పంటలు ఎండిపోతాయని దీనిని రైతులు గుర్తించాలన్నారు. తక్కువ నీరుతో పండే పంటల ను సాగు చేయాలన్నారు. ఇదే యాసంగి సీజన్లో రైతులు తమ భూముల భూసార పరీక్షలు చేయించుకోవాలన్నారు. తెలంగాణ రైతు సంఘం గౌరవ అధ్యక్షులు తెలుగు అకాడమీ చైర్మన్ ప్రొఫెసర్ వెంకట నారాయణ మాట్లాడుతూ మారిన వాతావరణ పరిస్థితుల్లో సరైన పంటలు పండించేందుకు ప్రభుత్వపరంగా ఉండే పథకాలను ఉపయోగించుకోవాలన్నారు. రైతులు పండించిన పంట దళారుల పాలు చేయకుండా రైతులే సొసైటీలను ఏర్పాటు చేసుకొని అభివృద్ధి కావాలన్నారు. నాబార్డ్ లాంటి జాతీయ సంస్థలను ఉపయోగించుకోవాలని సహకార సంఘాల ఏర్పాటుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలి సంఘం (ఏఐకేఎంఎస్) ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి రాచర్ల బాలరాజు తెలంగాణ రైతు సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓదెల రాజయ్య తెలంగాణ ఉద్యమ నాయకులు సోమ రామ్మూర్తి, సేంద్రీయ వ్యవసాయ నిపుణులు షేక్ హుస్సేన్, నవ క్రాంతి రైతు ఉత్పత్తిదారుల సంస్థ చైర్మన్ బుగ్గే శేఖర్, సంఘ ఉపాధ్యక్షులు హంసల్ రెడ్డి, ఆర్ దామోదర్ రెడ్డి, ముగిడే పీరయ్య, మోహన్ రావు సిరుల రవీందర్, బి రవీందర్, ఎన్ విజయ్ లతోపాటు వివిధ ప్రాంతాల నుండి వచ్చిన రైతులు పాల్గొన్నారు.

రామస్వామి గుట్ట వద్ద ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన: మంత్రి ఉత్తమ్



హుజూర్ నగర్, నేటిధాత్రి:
రామస్వామి గుట్టవద్ద 110 ఎకరాలలో నిర్మిస్తున్న 2,160 ఇందిరమ్మ ఇండ్ల మోడల్ హౌసింగ్ కాలనీని త్వరలో ప్రారంభించనున్నట్లు మంత్రి అన్నారు. శుక్రవారం హుజుర్నగర్ నియోజకవర్గ కేంద్రంలోనీ రామస్వామి గుట్ట వద్ద నిర్మించిన మోడల్ హౌసింగ్ కాలనీని, ఎలక్ట్రిసిటీ, స్ట్రీట్ లైట్, గ్రీనరీ, త్రాగునీరు, పైలాన్ స్తూపం, సభాస్థలి పరిశీలించి మిగిలి పోయిన పనులను త్వరితగతిన నాణ్యతతో పూర్తి చేయాలని, గ్రీనరీలో నాటిన మొక్కలకు నీరు అందించి మొక్కలు ఎండిపోకుండా చూడాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా ఉండాలని అత్యంత అర్హులైన వారికి ప్రాధాన్యం ఇచ్చి సూక్ష్మంగా పరిశీలించి ఎటువంటి అవకతవకలకు తావు లేకుండా ఈ ప్రక్రియ చేపడుతున్నట్లు ఆయన చెప్పారు.ఈ కార్యక్రమంలో ఎంపీ రఘువీర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, ఎస్పీ కె .నరసింహ, ఆర్డీవో శ్రీనివాసులు, హౌసింగ్ పీడీ జబ్బార్, సంబంధిత శాఖల అధికారులు స్థానిక ప్రజా ప్రతినిధులు గుత్తేదారులు తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో బాధపడుతున్న గ్రామస్థుడిని పరామర్శించిన సర్పంచ్

చికిత్స పొందుతున్న రాకేష్‌కు రూ.2,116 ఆర్థిక సహాయం అందజేత



చందుర్తి, నేటిధాత్రి: చందుర్తి మండలం కిష్టంపేట గ్రామానికి చెందిన మర్రిపెల్లి రాకేష్ (34) పచ్చకామెర్ల వ్యాధితో బాధపడుతూ చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న స్థానిక సర్పంచ్ మొకానపెల్లి దేవరాజు, వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కాం రాజు శుక్రవారం బాధితుడిని పరామర్శించారు. రాకేష్ తల్లి అమ్మతను కలిసి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం బాధిత కుటుంబానికి ధైర్యం చెబుతూ రూ. 2,116 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. వేములవాడ ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి రాకేష్‌కు అందుతున్న వైద్య సేవలు, ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిపై కుటుంబ సభ్యులను ఆరా తీశారు. ఈ విషయం తెలుసుకున్న వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సైతం సర్పంచ్ దేవరాజు ద్వారా రాకేష్ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. అవసరమైన మెరుగైన వైద్యం కోసం ప్రభుత్వం తరఫున లేదా వ్యక్తిగతంగా తగిన సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. రాకేష్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. సర్పంచ్ సేవలపై గ్రామస్థుల హర్షం సర్పంచ్‌గా బాధ్యతలు నిర్వహించడమే కాకుండా, గ్రామంలో కష్టాల్లో ఉన్న ప్రజలను స్వయంగా కలిసి పరామర్శిస్తూ అండగా నిలవడం అభినందనీయమని గ్రామస్థులు, బాధిత కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన నాయకులు వడ్ల మల్లేశం తెలిపారు.

ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులకు బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్స్ సంఘీభావం

భూపాలపల్లి, నేటిధాత్రి:



భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ముందు 25 రోజులుగా ఎన్ హెచ్ ఎం ఉద్యోగులు రిలే నిరాహార దీక్షలు చేయడం జరుగుతుంది ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులకు బీఆర్ఎస్ పార్టీ మున్సిపల్ కౌన్సిలర్లు సంపూర్ణ సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులను ప్రభుత్వం బేషరతుగా వెంటనే రెగ్యులరైజ్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని, మహిళా ఉద్యోగులకు పెండింగ్‌లో ఉన్న ప్రసూతి సెలవులతో పాటు వారి అన్ని న్యాయమైన కోరికలను తక్షణమే నెరవేర్చాల్సిందేనని బీఆర్ఎస్ పార్టీ మున్సిపల్ కౌన్సిలర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత 25 రోజులుగా ఉద్యోగులు విధులకు దూరంగా ఉండి దీక్షా శిబిరంలో కూర్చుంటుంటే ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం శోచనీయం. ఫలితంగా గ్రామీణ ప్రాంతాల్లోని నిరుపేదలకు ప్రాథమిక వైద్య సేవలు అందక, చిన్నపిల్లల వ్యాక్సినేషన్ ప్రక్రియ పూర్తిగా నిలిచిపోయింది. గతంలో వ్యాక్సినేషన్‌లో టాప్ 5 స్థానంలో ఉన్న రాష్ట్రం, నేడు ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా 35వ స్థానానికి పడిపోయింది. పేద ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని, ఇప్పటికైనా ప్రభుత్వం తన మొండివైఖరి వీడి ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల న్యాయమైన కోరికలను తక్షణమే నెరవేర్చాల్సిందేనని, సమస్యలు పరిష్కారమయ్యేంత వరకు వారి పక్షాన నిలబడి అలుపెరగని పోరాటం చేస్తామని బీఆర్ఎస్ పార్టీ మున్సిపల్ కౌన్సిలర్లు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు గంద్ర హరీష్ రెడ్డి (ఫ్లోర్ లీడర్) బుర్ర రమాదేవి సదానందం బొంతల సతీష్ మోతే రాజు భోగం నరేందర్ వాసల ఈశ్వరమ్మ రత్నం సుమంజలి అవినాష్ బెజ్జల శ్యామల కట్ల పూర్ణచందర్ జ్యోతుల మంజుల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన రేగొండ జడ్పీహెచ్ఎస్ విద్యార్థినులు



భూపాలపల్లి, నేటిధాత్రి: 70వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో వరంగల్‌లోని దేశాయిపేట హైస్కూల్‌లో నిర్వహించిన ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి సైక్లింగ్ పోటీల్లో జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు చెందిన విద్యార్థినులు అద్భుత ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ంగొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన అండర్-14 బాలికల విభాగంలో వై.అంజలి, అండర్-17 బాలికల విభాగంలో ఎం.గౌతమి తమ ప్రతిభను చాటుకుని రాష్ట్ర స్థాయి సైక్లింగ్ పోటీలకు అర్హత సాధించారు.జిల్లాకు గర్వకారణంగా నిలిచిన ఈ విద్యార్థినులను జిల్లా యువజన మరియు క్రీడల శాఖ అధికారి సీహెచ్. రఘు, రేగొండ పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ విజిత, , పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు.రాష్ట్ర స్థాయి పోటీల్లోనూ ఇదే స్ఫూర్తితో రాణించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి రఘు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థినుల విజయానికి కృషి చేసిన ఫిజికల్ డైరెక్టర్, ఉపాధ్యాయులను అభినందించారు.

22th ANNIVERSARY 2004-2025 వసంతాల అక్షరోద్యమం

నిఖార్సయిన వార్తల నిజరూపం

నేటిధాత్రి®

22ND ANNIVERSARY

22వ వసంతపు తోరణం

చరిత్రను చెప్పాలన్నా , ఆ చరిత్రను నిక్షిప్తం చేయాలన్నా కావాల్సింది "అక్షరం"

"నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో "21 మైలు రాళ్లు " దాటుకొని ముందుకు సాగుతూ ,
తెలుగు రాష్ట్రాల గుండెను నింపుకొని , తడి ఆరని అక్షరాలు మోసుకుంటూ
పత్రికా ప్రయాణం సాగిస్తూ **"22 వ వసంతం"** లోకి దిగ్విజయంగా
అడుగిడుతుందని సగర్వంగా చెబుతున్నాము.

"నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో

**మీరు ఇప్పటివరకు అందించిన , అందిస్తున్న సహాయ ,
సహకారాలు మునుముందు కూడా ఇలాగే కొనసాగాలని
మనస్ఫూర్తిగా కోరుకుంటూ....**



మీ
కట్టా శివ సుబ్రహ్మణ్యం
సీఈఓ నేటిధాత్రి డిజిటల్ మీడియా
8520007444

22ND ANNIVERSARY


వసంతాల అక్షరోద్యమం



మీ
కట్టా రాఘవేందర్ రావ్
సీఈఓ నేటిధాత్రి దినపత్రిక
9908658888, 8297779999

Corporate Office Address :
Srinivasa Nilayam 3rd Floor UBI Colony Road no: 03
Near TV9 Office Banjara Hills Hyderabad Pin Code : 500034

కాఫీతో గుండెకు రక్ష



మారిన జీవనశైలిలో గుండె జబ్బుల ముప్పు నానాటికీ పెరుగుతున్నది. అయితే, మనం రోజూ తాగే కాఫీ గుండెను పదిలంగా ఉంచుతుందని సరికొత్త పరిశోధనలు వెల్లడిస్తున్నాయి. రోజుకు రెండు నుంచి మూడు కప్పుల కాఫీ తాగడం వల్ల గుండె జబ్బుల ముప్పు గణనీయంగా తగ్గుతుందని శాస్త్రవేత్తలు నిరూపించారు. ఆస్ట్రేలియాలోని మెల్‌బోర్న్ బేకర్ హార్ట్ అండ్ డయాబెటిస్ ఇన్‌స్టిట్యూట్ శాస్త్రవేత్తలు ఈ ప్రతిష్ఠాత్మక పరిశోధనను నిర్వహించారు. బ్రిటన్‌కు చెందిన 'యూకే బయోబ్యాంక్' నుంచి సేకరించిన దాదాపు నాలుగున్నర లక్షల మంది డేటాను విశ్లేషించి ఈ అంచనాకు వచ్చారు. దాదాపు పన్నెండున్నర సంవత్సరాల పాటు వీరి ఆరోగ్య అలవాట్లను, కాఫీ వినియోగాన్ని పరిశోధకులు నిశితంగా గమనించారు. ఈ సుదీర్ఘ అధ్యయనంలో ఆశ్చర్యకరమైన నిజాలు వెలుగుచూశాయి.

రోజుకు 2-3 కప్పుల కాఫీ తాగే వారిలో గుండె జబ్బులు వచ్చే ప్రమాదం, కాఫీ తాగని వారి కంటే 20% తక్కువగా ఉన్నట్లు తేలింది. గ్రౌండ్ కాఫీ, ఇన్‌స్టంట్ కాఫీ లేదా డీకాఫిన్ అంటే కెఫిన్ తీసేసిన కాఫీ... రకం ఏదైనా సరే, కాఫీ క్రమం తప్పకుండా తాగే వారిలో అకాల మరణాల రేటు చాలా తక్కువగా ఉంది. ఇక, కాఫీలో కేవలం కెఫిన్ మాత్రమే కాదు, శరీరంలో వాపులను తగ్గించే, జీవక్రియలను మెరుగుపరిచే 100కు పైగా జీవసంబంధిత సమ్మేళనాలు ఉన్నాయని పరిశోధకులు గుర్తించారు. అయితే... చక్కెర, పాలు అతిగా లేకుండా బ్లాక్ కాఫీ లేదా తక్కువ మోతాదు పాలతో తీసుకుంటే ఈ ఫలితాలు మరింత మెరుగ్గా ఉంటాయని శాస్త్రవేత్తలు సూచిస్తున్నారు. నిజజీవితంలో ఎంతో ఉపయోగపడే ఈ పరిశోధన, కాఫీ ప్రియులకు ఒక తీపి కబురనే చెప్పాలి!

ఆరోగ్యమే మహాభాగ్యం..

ఆరోగ్యంగా ఉండాలంటే ఈ 10 అలవాట్లు తప్పనిసరి



నేటి వేగవంతమైన జీవనశైలిలో మహిళలు ఉద్యోగ బాధ్యతలు, కుటుంబ సంరక్షణ, గృహ నిర్వహణ వంటి అనేక పనులను ఒకేసారి నిర్వహిస్తుంటారు. ఈ నిరంతర మానసిక ఒత్తిడి, బాధ్యతల కారణంగా మహిళల శరీరం, ముఖ్యంగా మెదడు, పురుషులతో పోలిస్తే ఎక్కువ విశ్రాంతిని కోరుకుంటుందని తాజా పరిశోధనలు సూచిస్తున్నాయి. అందుకే మహిళలకు సాధారణంగా పురుషుల కంటే కొంత ఎక్కువ నిద్ర అవసరమవుతుందని నిపుణులు చెబుతున్నారు. నిపుణుల ప్రకారం పెద్దలకు రోజుకు సగటున 7 నుంచి 9 గంటల నిద్ర అవసరం. అయితే మహిళలు రోజంతా అనేక బాధ్యతలను సమన్వయం చేయాల్సి రావడంతో వారి మెదడు ఎక్కువగా పనిచేస్తుంది. ఈ కారణంగా మెదడు పూర్తిగా కోలుకోవడానికి అదనంగా 20 నుంచి 60 నిమిషాల నిద్ర అవసరమయ్యే అవకాశం ఉందని అధ్యయనాలు వెల్లడించాయి.

మానసిక శ్రమ ఎక్కువ..

పరిశోధనల ప్రకారం రోజంతా ఎక్కువ మానసిక శ్రమ చేసినప్పుడు మెదడుకు రాత్రి సమయంలో మరింత విశ్రాంతి అవసరం అవుతుంది. మహిళలు సాధారణంగా ఒకేసారి అనేక పనులను నిర్వహించడం వల్ల మెదడులోని వివిధ భాగాలు ఎక్కువగా చురుకుగా పనిచేస్తాయి. గాఢ నిద్ర సమయంలో ఈ భాగాలు మరమ్మత్తులు చేసుకుని తదుపరి రోజుకు సిద్ధమవుతాయి. నిద్ర సమయం తగ్గితే ఈ ప్రక్రియకు అంతరాయం కలుగుతుంది. మహిళల నిద్రపై హార్మోన్ల ప్రభావం కూడా గణనీయంగా ఉంటుంది. రుతుచక్ర సమయంలో ఈస్ట్రోజెన్, ప్రొజెస్టెరాన్ స్థాయిల్లో మార్పులు రావడం వల్ల నిద్రకు ఆటంకం కలుగుతుంది. గర్భధారణ సమయంలో శారీరక అసౌకర్యం, గుండె స్పందన పెరగడం, శిశువు కదలికలు వంటి కారణాలతో నిద్ర మధ్యలో పలుమార్లు మెళకువ వస్తుంది. అలాగే మెనోపాజ్ దశలో హార్మోన్ల తగ్గుదల వల్ల రాత్రిపూట చెమటలు, నిద్రలేమి వంటి సమస్యలు పెరిగే అవకాశం ఉంటుంది.

సరిపడా నిద్ర పొందితేనే..

సరిపడా నిద్ర పొందినప్పుడు మహిళల జ్ఞాపకశక్తి మెరుగుపడుతుంది. భావోద్వేగ నియంత్రణ సులభమవుతుంది. అలాగే ఆకలి, తృప్తిని నియంత్రించే హార్మోన్లు సమతుల్యంగా పనిచేయడంతో బరువు నియంత్రణకు కూడా సహాయపడుతుంది. శరీరం శక్తిని సమర్థవంతంగా వినియోగించుకునే సామర్థ్యం పెరుగుతుంది. అవసరమైన నిద్రను తరచూ తగ్గించుకోవడం వల్ల మొదట అలసట, చిరాకు, ఏకాగ్రత లోపం, నిర్ణయాలు తీసుకోవడంలో ఇబ్బందులు వంటి సమస్యలు కనిపిస్తాయి. దీర్ఘకాలంలో ఆందోళన, డిప్రెషన్, బరువు పెరగడం, ఇన్సులిన్ నిరోధకత, గుండె సంబంధిత వ్యాధుల ప్రమాదం పెరుగుతుందని అధ్యయనాలు హెచ్చరిస్తున్నాయి.

నిద్రలేమి సంకేతాలు ఇవే..

తీవ్రమైన నిద్రలేమికి కొన్ని హెచ్చరిక సంకేతాలు కూడా ఉంటాయి. మధ్యాహ్నం సమయంలో అధిక అలసట, తీపి లేదా అధిక కేలరీల ఆహారాలపై తీవ్రమైన కోరిక, చిన్న విషయాలకే చిరాకు, మంచంపై చాలాసేపు గడిపినా ఉదయం తాజాగా అనిపించకపోవడం వంటి లక్షణాలను నిర్లక్ష్యం చేయరాదని నిపుణులు సూచిస్తున్నారు. సాధారణంగా పెద్దలకు 7 నుంచి 9 గంటల నిద్ర అవసరమైనప్పటికీ, చాలా మంది మహిళలకు 8 నుంచి 8.5 గంటల నాణ్యమైన నిద్ర లభిస్తే శరీరం, మెదడు పూర్తిగా పునరుద్ధరించుకునే అవకాశం ఉంటుంది. అందుకే నిద్రను విలాసంగా కాకుండా ఆరోగ్యానికి అత్యవసరమైన అవసరంగా భావించాలని నిపుణులు సూచిస్తున్నారు. నిద్ర నాణ్యతను మెరుగుపరచాలంటే ప్రతిరోజూ ఒకే సమయంలో నిద్రపోవడం, ఒకే సమయంలో లేవడం అలవాటు చేసుకోవాలి. నిద్రకు గంట ముందు మొబైల్, టాబ్లెట్ వంటి పరికరాల వినియోగాన్ని తగ్గించాలి. సాయంత్రం తర్వాత కెఫీన్, మద్యం, భారమైన ఆహారాన్ని పరిమితం చేయడం మంచిది. అలాగే పడకగది ఉష్ణోగ్రతను చల్లగా ఉంచడం ద్వారా గాఢ నిద్రకు అనుకూల వాతావరణం ఏర్పడుతుందని నిపుణులు చెబుతున్నారు.

వేసవిలో మునగాకుతో కలిగే అద్భుత ప్రయోజనాలు.. తెలిస్తే అస్సలు వదలరు

ఇంటర్నెట్ డెస్క్: సాధారణంగా మునగ కాయలను మనం ఎంతో ఇష్టంగా తింటాం. కానీ, మునగాకులోని ఆరోగ్య రహస్యాలను చాలా మంది పట్టించుకోరు. మునగాకు వేసవి కాలంలో శరీరానికి ఒక వరప్రసాదం లాంటిది. ఎండల వేడిని తట్టుకోవడమే కాకుండా, శరీరానికి అవసరమైన పోషకాలను అందించడంలో ఇది అద్భుతంగా పనిచేస్తుంది. మునగ ఆకు వల్ల కలిగే ముఖ్యమైన ప్రయోజనాలు ఎంటో తెలుసుకుందాం.

1. శరీరానికి చలవ:

మునగాకులో సహజసిద్ధమైన చలవ చేసే గుణాలు మెండుగా ఉన్నాయి. వేసవిలో శరీర ఉష్ణోగ్రత పెరగకుండా నియంత్రించడంలో ఇది సహాయపడుతుంది. దీనివల్ల వడదెబ్బ తగిలే ప్రమాదం తగ్గుతుంది.

2. శక్తినిచ్చే పవర్‌హౌస్:

వేసవిలో అధిక చెమట వల్ల మనం త్వరగా అలసిపోతాం. మునగాకులో ఉండే ఐరన్, క్యాల్షియం, విటమిన్లు శరీరానికి తక్షణ శక్తిని అందిస్తాయి. నీరసాన్ని తగ్గించి రోజంతా ఉత్సాహంగా ఉండేలా చేస్తాయి.

3. రోగనిరోధక శక్తి పెంపు:

వేసవిలో ఆహారం త్వరగా పాడవడం వల్ల ఇన్ఫెక్షన్లు వచ్చే అవకాశం ఉంటుంది. మునగాకులో ఉండే విటమిన్-సి రోగ నిరోధక వ్యవస్థను బలోపేతం చేసి, ఇన్ఫెక్షన్ల నుంచి మనల్ని కాపాడుతుంది.

4.జీర్ణక్రియ మెరుగుపడుతుంది:

మునగ ఆకులో పీచు పదార్థం పుష్కలంగా ఉంటుంది. ఇది వేసవిలో వచ్చే మలబద్ధకం, అజీర్తి వంటి సమస్యలను దూరం చేస్తుంది. పొట్టను శుభ్రంగా ఉంచుతుంది.

5. చర్మ సౌందర్య:

ఎండ వల్ల చర్మం కమిలిపోవడం సహజం. మునగాకులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు చర్మ కణాలను రక్షించి, చర్మం ప్రకాశవంతంగా ఉండేలా చేస్తాయి.

6. మునగాకుతో విటమిన్ సి:

విటమిన్ సి అధికంగా ఉన్న పదార్థాలు అంటే నిమ్మకాయ, ఉసిరికాయ, నారింజ వంటి పండ్లతో మునగాకు కలిపి తీసుకుంటే చాలా మంచిది. మునగాకు పొడి చేసుకొని అందులో కాసింత నిమ్మరసం కలుపుకొని తీసుకుంటే రుచికి రుచి.. ఆరోగ్యానికి ఆరోగ్యం.

7. మిరియాలతో మునగాకు:

మిరియాలలో యాంటీ ఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉంటాయి. మునగాకుతో మిరియాలు కలిపి తీసుకుంటే న్యూట్రియెంట్స్ రెట్టింపవుతాయి. పొడిగా చేసుకొనేటప్పుడు అందులో కొన్ని మిరియాలు కలుపుకుంటే బాగుంటుంది.

మునగ ఆకును ఎలా తీసుకోవాలి?



వారానికి రెండు సార్లు పప్పులో కానీ, ఇతర కూరల్లో మునగాకు వేసుకొని తింటే మంచిది.

ఎండబెట్టిన ఆకును పొడి చేసి మజ్జిగలో కలుపుకుని తాగితే వేసవి వేడి నుంచి ఉపశమనం లభిస్తుంది.

పరగడుపున మునగ ఆకుల డికాషన్ తీసుకుంటే ఆరోగ్యానికి చాలా మంచిది

గమనిక: ఇందులోని సమాచారం ఇంటర్నెట్‌లో అందుబాటులో ఉన్న వివిధ వనరుల ఆధారంగా పాఠకులకు అందించడం జరుగుతోంది. ఈ సమాచారాన్ని నేటిధాత్రి స్వతంత్రంగా ధ్రువీకరించలేదు.

వెల్లుల్లితో ఎన్ని లాభాలో..
విరిగిన ఎముకలతో సహా..

ఏ మహామూలిక గుండెజబ్బులకు గొప్ప ఔషధమో, కుష్ఠ సహా అన్ని చర్మవ్యాధులకు నివారకమో, పక్షవాతం మొదలుకొని నరాల వ్యాధులన్నింటికీ ఉపశమనమో... విరిగిన ఎముకలతో సహా సమస్త ఎముక వ్యాధులను ఎదుర్కొనే శక్తిని కలిగిస్తుందో, సంతానాన్నిస్తుందో లైంగిక సమర్థతని పెంచుతుందో ఆ మహౌషధి... వెల్లుల్లికి దణ్ణాలు.



ఇమ్యూనిటీ బూస్టర్ వెల్లుల్లి

కాశ్యపసంహిత వైద్యగ్రంథంలో 'లశునకల్పం' అనే అధ్యాయమే ఉంది. వెల్లుల్లి ఆయుష్షును పెంచుతుంది, ఊపిరితిత్తుల్లో పేరిన కఫాన్ని కరిగిస్తుంది. జీర్ణశక్తిని, బలాన్ని, లైంగిక శక్తిని పెంపొందిస్తుంది. ఈ కారణాల వల్లే ఆయుర్వేదం వెల్లుల్లిని అమృతంతో సమా నం అన్నది! జీవశక్తినిచ్చే రెజువెనేటర్ వెల్లుల్లి.

వెల్లుల్లి నోటిదుర్వాసనను తగ్గించి రక్తాన్ని శుద్ధి చేస్తుంది. కొవ్వును నియంత్రిస్తుంది. దంతాలు, కండరాలు, గోళ్లు, వెంట్రుకలు బల పడేలా చేసి శరీర వర్ణాన్ని మెరుగుపరుస్తుంది. రక్తప్రసరణను, నాడీవ్యవస్థను ఉత్తేజితం చేస్తుంది. అలాగే స్త్రీ-పురుషులలో సంతాన వ్యవస్థను బలపరచి సంతానప్రాప్తికి సహాయ పడుతుంది. మేధస్సు పెరుగుతుంది. కంఠస్వరం మెరుగవుతుంది.

పాలలో ఉడికించిన వెల్లుల్లి తాగితే ఆస్తమా తగ్గుతుంది. క్షయ, న్యుమోనియాలో కఫాన్ని కరిగించి శ్వాస సులభం చేస్తుంది. వెల్లుల్లి రసాన్ని వేడి నీటితో తీసుకుంటే ఉబ్బనం, దగ్గు, ఆయాసం తగ్గుతాయి.

ఔషధంలా తినాలి!

వెల్లుల్లిని ఔషధంగా తీసుకున్నప్పుడే దాని ప్రయోజనాలు దక్కుతాయి. రోజుకు రెండు రెబ్బలు ఎక్కువలో ఎక్కువ మోతాదుఅంతకు మించకుండా ఉంటేనే ఆరోగ్యానికి మంచిది. మితిమీరితే ప్రయోజనానికి బదులు హాని కలుగుతుంది. బీ-కాంప్లెక్స్ మాత్ర రోజుకొక్కటి వేసుకుంటే బలం. అంతకన్నా ఎక్కువ మింగితే ఎలా ప్రమాదకరమో, అలాగే వెల్లుల్లి అతిగా తింటే గుండె, చర్మం, నరాలు, సంతాన యోగ్యత, లైంగిక సామర్థ్యానికి హాని కలిగించవచ్చు.

ఒక మనిషికి రోజుకు 1-2 రెబ్బల వెల్లుల్లి ఎక్కువలో ఎక్కువ మోతాదు. అంతకన్నా ఎక్కువగా తినవద్దనే సూచన! వంటకాల్లో వెల్లుల్లి తిననివారు భోంచేశాక 1-2 రెబ్బలు పొట్టు వలిచి, నమలకుండా మింగేయవచ్చు!

అమృతమే కానీ...

దేవతల అమృతం భూమిపై చింది వెల్లుల్లి మొలిచిందని ఐతిహ్యం. అది అశుభ్రమైన చోట పడటాన దానికి దుర్వాసన ఏర్పడిందని కథ. సుగంధ ద్రవ్యాలలో వెల్లుల్లి ఉగ్రగంధి. మాంసంలోని దుర్వాసన తొలగించేందుకు ఉపయోగపడ్తుంది. కూరగాయలకు అలాంటి వాసనలేవీ ఉండవు కాబట్టి, శాకాహారంలో దీనికి అంత అవసరం లేదని భావించి శ్రోత్రియులు, శుద్ధ శాకాహారులు సాధారణంగా వెల్లుల్లి వాడరు. "వెల్లుల్లిం దిలపిష్టమున్ మెసవితిన్ విశ్వస్త వడ్డింపగా" అంటూ వెల్లుల్లి వేసి వండిన తెలికిపిండిని విధవరాలు వడ్డిస్తుంటే తినాల్సి వచ్చిన దౌర్భాగ్యానికి బాధపడ్డాడు శ్రీనాథుడు.

నేటి కాలంలో విచిత్రంగా వెల్లుల్లి వాడకం మితిమీరింది. ఆఖరికి ఇడ్లీచట్నీలో కూడా వెల్లుల్లి కలిపేస్తున్నారు. రేపు ఇడ్లీలో వెల్లుల్లి కలిపినా ఆశ్చర్యం లేదు. అవధులు దాటిన వేలంవెర్రి ప్రమాదకరం. వెల్లుల్లి అతిగా తిన్న వ్యక్తుల శరీరం నుంచి వెలువడే గవులుకంపు ఇతరులకు చాలా ఇబ్బంది కలిగిస్తుంది. పౌర సంబంధమైన వృత్తుల్లో ఉన్నవారి కెరీర్‌ని కూడా అది దెబ్బతీస్తుంది.

వెల్లుల్లి మొదట ఔషధ ద్రవ్యమే! వంటిల్లు వెల్లుల్లికి సొంతిల్లు కాదు! 4,500 సంవత్సరాల క్రితం ఈజిప్ట్ పిరమిడ్ల నిర్మాణ కాలంలో కార్మికులంతా బలం, ఆరోగ్యం కోసం వెల్లుల్లి తప్పనిసరిగా తినాలని ఒక రాజాజ్ఞ ఉండేదట! అలా వంట గదిలోకి ప్రవేశించింది వెల్లుల్లి. ఆహార పదార్థాల్లో అత్యవసరం అయితేనే వెల్లుల్లిని చేర్చండి. కమ్మగా ఉండే వంటకాల సహజ పరిమళాన్ని వెల్లుల్లి కమ్మేస్తుంది. ఏ కూరతిన్నా వెల్లుల్లి రుచే! అందువలన కూర గాయల సహజ పరిమళాన్ని, రుచిని ఆస్వాదిం చలేకపోతున్నాం! అతి సర్వత్రా వర్జయేత్ కదా!

– డా. జి వి పూర్ణచందు, 9440172642

పురుషుల కన్నా మహిళలకు నిద్ర కాస్త ఎక్కువ అవసరం.. ఎందుకంటే..?

నేటి వేగవంతమైన జీవనశైలిలో మహిళలు ఉద్యోగ బాధ్యతలు, కుటుంబ సంరక్షణ, గృహ నిర్వహణ వంటి అనేక పనులను ఒకేసారి నిర్వహిస్తుంటారు. ఈ నిరంతర మానసిక ఒత్తిడి, బాధ్యతల కారణంగా మహిళల శరీరం, ముఖ్యంగా మెదడు, పురుషులతో పోలిస్తే ఎక్కువ విశ్రాంతిని కోరుకుంటుందని తాజా పరిశోధనలు సూచిస్తున్నాయి. అందుకే మహిళలకు సాధారణంగా పురుషుల కంటే కొంత ఎక్కువ నిద్ర అవసరమవుతుందని నిపుణులు చెబుతున్నారు. నిపుణుల ప్రకారం పెద్దలకు రోజుకు సగటున 7 నుంచి 9 గంటల నిద్ర అవసరం. అయితే మహిళలు రోజంతా అనేక బాధ్యతలను సమన్వయం చేయాల్సి రావడంతో వారి మెదడు ఎక్కువగా పనిచేస్తుంది. ఈ కారణంగా మెదడు పూర్తిగా కోలుకోవడానికి అదనంగా 20 నుంచి 60 నిమిషాల నిద్ర అవసరమయ్యే అవకాశం ఉందని అధ్యయనాలు వెల్లడించాయి.

మానసిక శ్రమ ఎక్కువ..

పరిశోధనల ప్రకారం రోజంతా ఎక్కువ మానసిక శ్రమ చేసినప్పుడు మెదడుకు రాత్రి సమయంలో మరింత విశ్రాంతి అవసరం అవుతుంది. మహిళలు సాధారణంగా ఒకేసారి అనేక పనులను నిర్వహించడం వల్ల మెదడులోని వివిధ భాగాలు ఎక్కువగా చురుకుగా పనిచేస్తాయి. గాఢ నిద్ర సమయంలో ఈ భాగాలు మరమ్మత్తులు చేసుకుని తదుపరి రోజుకు సిద్ధమవుతాయి. నిద్ర సమయం తగ్గితే ఈ ప్రక్రియకు అంతరాయం కలుగుతుంది. మహిళల నిద్రపై హార్మోన్ల ప్రభావం కూడా గణనీయంగా ఉంటుంది. రుతుచక్ర సమయంలో ఈస్ట్రోజెన్, ప్రొజెస్టెరాన్ స్థాయిల్లో మార్పులు రావడం వల్ల నిద్రకు ఆటంకం కలుగుతుంది. గర్భధారణ సమయంలో శారీరక అసౌకర్యం, గుండె స్పందన పెరగడం, శిశువు కదలికలు వంటి కారణాలతో నిద్ర మధ్యలో పలుమార్లు మెళకువ వస్తుంది. అలాగే మెనోపాజ్ దశలో హార్మోన్ల తగ్గుదల వల్ల రాత్రిపూట చెమటలు, నిద్రలేమి వంటి సమస్యలు పెరిగే అవకాశం ఉంటుంది.

సరిపడా నిద్ర పొందితేనే..

సరిపడా నిద్ర పొందినప్పుడు మహిళల జ్ఞాపకశక్తి మెరుగుపడుతుంది. భావోద్వేగ నియంత్రణ సులభమవుతుంది. అలాగే ఆకలి, తృప్తిని నియంత్రించే హార్మోన్లు సమతుల్యంగా పనిచేయడంతో బరువు నియంత్రణకు కూడా సహాయపడుతుంది. శరీరం శక్తిని సమర్థవంతంగా వినియోగించుకునే సామర్థ్యం పెరుగుతుంది. అవసరమైన నిద్రను తరచూ తగ్గించుకోవడం వల్ల మొదట అలసట, చిరాకు, ఏకాగ్రత లోపం, నిర్ణయాలు తీసుకోవడంలో ఇబ్బందులు వంటి సమస్యలు కనిపిస్తాయి. దీర్ఘకాలంలో ఆందోళన, డిప్రెషన్, బరువు పెరగడం, ఇన్సులిన్ నిరోధకత, గుండె సంబంధిత వ్యాధుల ప్రమాదం పెరుగుతుందని అధ్యయనాలు హెచ్చరిస్తున్నాయి.



నిద్రలేమి సంకేతాలు ఇవే..

తీవ్రమైన నిద్రలేమికి కొన్ని హెచ్చరిక సంకేతాలు కూడా ఉంటాయి. మధ్యాహ్నం సమయంలో అధిక అలసట, తీపి లేదా అధిక కేలరీల ఆహారాలపై తీవ్రమైన కోరిక, చిన్న విషయాలకే చిరాకు, మంచంపై చాలాసేపు గడిపినా ఉదయం తాజాగా అనిపించకపోవడం వంటి లక్షణాలను నిర్లక్ష్యం చేయరాదని నిపుణులు సూచిస్తున్నారు. సాధారణంగా పెద్దలకు 7 నుంచి 9 గంటల నిద్ర అవసరమైనప్పటికీ, చాలా మంది మహిళలకు 8 నుంచి 8.5 గంటల నాణ్యమైన నిద్ర లభిస్తే శరీరం, మెదడు పూర్తిగా పునరుద్ధరించుకునే అవకాశం ఉంటుంది. అందుకే నిద్రను విలాసంగా కాకుండా ఆరోగ్యానికి అత్యవసరమైన అవసరంగా భావించాలని నిపుణులు సూచిస్తున్నారు. నిద్ర నాణ్యతను మెరుగుపరచాలంటే ప్రతిరోజూ ఒకే సమయంలో నిద్రపోవడం, ఒకే సమయంలో లేవడం అలవాటు చేసుకోవాలి. నిద్రకు గంట ముందు మొబైల్, టాబ్లెట్ వంటి పరికరాల వినియోగాన్ని తగ్గించాలి. సాయంత్రం తర్వాత కెఫీన్, మద్యం, భారమైన ఆహారాన్ని పరిమితం చేయడం మంచిది. అలాగే పడకగది ఉష్ణోగ్రతను చల్లగా ఉంచడం ద్వారా గాఢ నిద్రకు అనుకూల వాతావరణం ఏర్పడుతుందని నిపుణులు చెబుతున్నారు.



హరీష్ మీద యుద్ధమా! కాంగ్రెస్‌కు సాధ్యమా?

హరీష్ మూలాలు ఉద్యమ మర్రి ఊడలు... వాటిని తెంపడం, నరకడం అసాధ్యం!

హరీష్ రాజకీయం పిల్లల మర్రి లాంటి ఊడలు | జనం గుండెల్లో నిండిన అనుబంధాలు



భీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888

గెలిచేది ఎప్పుడు హరీష్ సైన్యమే..
విజయం హరీష్ సొంతమే





హైదరాబాద్, నేటిధాత్రి:

హరీష్‌రావు అంటే తెలంగాణ ఉద్యమ రాజకీయ పోరాట యోధుడు. కేసిఆర్ తర్వాత వినిపించే మొదటిపేరు. అలాంటి నాయకుడిని రాజకీయంగా ఎదుర్కొవడం అంటే పోచమ్మ గుడి ముందు పొట్టేలుతో పోట్లాట పెట్టుకున్నట్లే! గడచిన యాభై ఏళ్లుగా సిద్దిపేట గడ్డ మీద కాంగ్రెస్ జెండా ఎగరాలంటేనే భయపడింది. మరో ఇరవై ఏళ్ల వరకు ఆ అవకాశం వస్తుందా? రాదా? అనేది కూడా చెప్పలేని బలవంతుడు హరీష్‌రావు వున్నారు. ఆయన మీద పోటీ చేయాలంటేనే నాయకులు ముందుకు వచ్చేందుకు గత ఇరవైఐదేళ్లుగా ఎవరూ ముందకు రావడం లేదు. తూతూ మంత్రంగా రాజకీయ పార్టీల నుంచి నామ్‌కే వాస్తే అభ్యర్థులుగా బరిలో నిలుస్తారు. అలాంటి వారిలో హరీష్‌రావుకు ఎదురుగా నిలబడిన వారిలో ఏ ఒక్కరికీ డిపాజిట్ కూడా దక్కలేని ఎన్నికలు మన కళ్ల ముందే వున్నాయి. లక్షాఇరవై వేల మెజార్టీతో తన మెజార్టీని పెంచుకుంటూ ప్రజల గుండెల్లో మరింత పదిలమౌతూ హరీష్ రావు గెలుస్తూ వస్తున్నారు. అలాంటి హరీష్‌రావు ఇలాకాలో కాంగ్రెస్ కథన బేరీ మోగించడంటే సింహ ముందు జింక పల్లి ఫ్లూటు ఊదినట్లే లెక్క. ఎందుకంటే హరీష్‌రావు అనే నాయకుడికి ప్రజలే సిద్దిపేటను కంచుకోట చేశారు. నాయకుడిగా హరీష్‌రావుకు సిద్దిపేట నియోకజవర్గ ప్రజలే కంచుకోటగా నిలుస్తూ వస్తున్నారు. ఆ కంచుకోటను బద్దలు కొట్టడం అంటే ఇప్పట్లో సాధ్యమయ్యేదికాదు. సిద్దిపేటలో బలమైన పునాదులు కేసిఆర్ తీస్తే, వాటి మీద కేసిఆర్ అనే బలమైన కోటను నిర్మాణం చేసిన పాలకుడు హరీష్‌రావు. అలా సిద్దిపేట అంటే హరీష్‌రావు, హరీష్‌రావు అంటే సిద్దిపేటగా మారి చరిత్రలో ఇంత ప్రజాభిమానం సొంతం చేసుకున్న నాయకుల్లో హరీష్‌రావు ముందు వరుసలో వుంటారు. అలాంటి హరీష్‌రావు ఉద్యమ మూలాలు మర్రి ఊడల్లా పేనుకుపోయాయి. వాటిని తుంచగలగే శక్తి ఎవరికీ లేదు. అలాంటిది ఆ ఊడలను నరకడం అనేది ఎవరితోనూ సాధ్యం కాదు. ఉమ్మడిరాష్ట్రంలోనే హరీష్‌ను ఓడించాలని చాలా ఉమ్మడి పాలకులు చాలా ప్రయత్నాలు చేశారు. ఉమ్మడి పాలకుల వల్లనే హరీష్ మెజార్టీ తగ్గించడమే సాధ్యం కాలేదు. హరీష్‌రావును ఓడించడం అనేది చరిత్ర వినిపించేది లేదు. అంతటి ప్రజామోదం కల్గిన బలమైన నాయకుడు హరీష్‌కు ప్రతి కుటంబంతో అనుబంధం ఏర్పడింది. సిద్దిపేట నియోజకవర్గంలోని ఏ గ్రామానికి హరీష్ వస్తున్నాడని తెలిసినా ఆయనను చూసేందుకు , ఆయన మాటలు వినేందుకు పనులు మానుకొని మరీ ఎదరు చూస్తారు. ఆయనతో మాట్లాడి కడుపునిండినంత సంతోషంగా వెళ్లారు. ఎందుకంటే అర్ధరాత్రి ఫోన్ చేసి అన్నా అని పిలిస్తే చాలు. పలుకుతాడు. ఆపదలో వున్నారంటే ఆ క్షణమే ఆదుకుంటాడు. అలా ప్రజల గుండెల్లో హరీష్ రావు గూడు కట్టుకొని వున్నారు. అక్కడో ఇక్కడో ఎవరో ఒకరు వ్యతిరేకించే వాళ్లు వుంటారు. అయినా వాళ్లంతా కలిసినా పిడికెడు వుండరు. వాళ్ల మాట వినే వాళ్లు ఒక్క శాతం కూడా వుండరు. అలాంటి సిద్దిపేట గడ్డ మీద కాంగ్రెస్ సభ పెట్టినా సిద్దిపేట నుంచి జనం కాంగ్రెస్ సభలకు రాదు. పొరుగు జిల్లాల నుంచి, పొరుగు నియోజకవర్గాల నుంచి కాంగ్రెస్ కార్యకర్తలు తెచ్చుకోవాల్సిందే. అంతే కాని సిద్ది పేట గడ్డ నుంచి పట్టు మని పది మంది కూడా హజరు కాదు. తెలిసి, తెలిసి మహా బారత యుద్ధం జరిగితే ఏం జరిగింది. న్యాయమే గెలిచింది. ధర్మమే గెలిచింది. అలాగే హరీష్‌రావు మీద రాజకీయ యుద్దానికి వెళ్లే గెలిచేది హరీష్‌సైన్యమే. విజయం హరీష్ సొంతమే! ఈ సంగతి కాంగ్రెస్ పార్టీ నాయకులకు కూడా తెలుసు. ఒక్క హరీష్‌రావు మీద యుద్దానికి వెళ్లాలంటే కాంగ్రెస్ సైన్యమంతా కదిలితే తప్ప అలికిడి అనిపించదు. అం దుకు క్యాబినేట్ మొత్తం కదలాలనుకోవడం అంటేనే పరోక్షంగా ఓడిపోయే యుద్దానికి కాంగ్రెస్ సన్నద్దమవడమే అవుతుంది. కనీనం వేకపోతు గాంభీర్యమైనా ప్రదర్శించాలన్నఆలోచనతోనే కాంగ్రెస్ పార్టీ సభ పెడుతుందని అనుకోవాలి. అయితే ఇక్కడ మరో విషయం చెప్పుకోవాలి. సిద్దిపేటలో కాంగ్రెస్ పార్టీ సభ పెడితే హడావుడి కనిపించదన్న ఆలోచనతోనే కాంగ్రెస్ ప్రభుత్వ అధికారిక సభ ఏర్పాటు చేస్తున్నారు. దాంతో అధికారిక సైన్యం హడావుడి ఎలాంటి లాభం వుండదు. తెలంగాణలో ముఖ్యంగా సిద్దిపేట ప్రజలకు హరీష్‌ను దూరం చేయడం అంటే సాధ్యమయ్యే పని కాదు. ఏ నియోజకవర్గంలో ఏ నాయకుడి మీద లేని అభిమానం తెలంగాణలోనే దేశంలో అంత సంపాదించుకున్న నాయకుడు హరీష్‌రావు తప్ప మరొకరు లేరనే చెప్పాలి. ఉద్యమకాలంలో ఓ వైపు ఉద్యమాన్ని కొనసాగిస్తూనే నియోకజవర్గ అభివృద్దికోసం హరీష్‌రావు పడిన తపన అంతా ఇంకా కాదు. ఉద్యమ సమయ మంతా కరువు కాలం. ఆ సమయంలో సాగుకు నీళ్లు లేవు. కనీసం పశువులకు నీటి చుక్క అందే పరిస్థితి లేదు. పశుగ్రాసానికి దిక్కులేదు. కాని తెలంగాణలో ఆనాడు తన నియోజకవర్గ రైతులకు ఉచితంగా పశుగ్రాసం ఆంధ్రా ప్రాంతం నుంచి తెప్పించి మరీ ఉచితంగా అందజేసిన ఏకైక నాయకుడు హరీషరావు. పశువుల కోసం సిద్దిపేటలోని గ్రామాల పరిధిలో రోడ్డు పక్కన ప్రత్యేకంగా నీటి సదుపాయాల కోసం చిన్న చిన్న నీటి గోలాలు ఏర్పాటు చేశారు. వాటిని వాటర్ ట్యాంకర్లతో నింపడం వల్ల రైతులకు ఆ రోజుల్లో ఏంతో మేలు జరిగింది. పశువుల ప్రాణాలు నిలిచాయి. వాటికి తోడు ఆ రోజుల్లోనే చెరువుల పూడికలు దగ్గరుండి రైతుల బాగస్వామ్యంతో తీయించిన నాయకుడు హరీష్‌రావు. ఇలా ఉద్యమ కాలంలోనే ఆయన చేసిన సేవలు అనేకం వున్నాయి. విద్య, వైద్య అవసరాలు కూడా ఆ రోజుల్లోనే తీర్చి తన నియోజకవర్గ ప్రజలను కాపాడుకున్న నాయకుడు హరీష్‌రావు. అలాంటి హరీష్‌రావు తెలంగాణ వచ్చిన తర్వాత మంత్రిగా వున్నంత కాలం చేసిన సిద్దిపేటని యోజకవర్గం బంగారు తునకను చేశారు. ఒకప్పుడు మట్టిరోడ్డుకు కూడా దిక్కులేని గ్రామాలన్నింటికి డబుల్ రోడ్లు వేయించారు. ప్రతి ఊరికి సాగు నీళ్లు అందిచారు. చెరువులు నింపించారు. అందుకోసం కాలువలు తవ్వించారు.

ఆ కాలువల్లో నిరంతరం నీళ్లు పారేలా చూసుకున్నారు. వాటితో పదేళ్లకాలంలోఏనాడు చెరువులు ఎండిపోకుండా చూసుకున్నాడు. సిద్దిపేటను సుందరంగా తీర్చిదిద్దారు. విద్య, వైద్య సౌకర్యాలుకల్పించారు. సిద్దిపేటకు రెండు మెడికల్ కాలేజీలు తెచ్చారు. డిగ్రీ కాలేజీని యూనివర్సిటీ కాలేజీలా తీర్చిదిద్దారు. సిద్దిపేటలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను నిర్మాణం చేశారు. ఒకప్పుడు దోమలు, వందులతో నిండి వుండే సిద్దిపేటను తెలంగాణలోనే అంత్యంత సుందర నగరంగా మార్చేశారు. పందులు దోమల మూలంగా సిద్దిపేట అంటేనే పైలేరియా వ్యాది బాధితులు వీదికి పది మంది వుండేవారు. సిద్దిపేటలో పందులు లేకుండా చేయడంతో, పైలేరియా కేసులు లేకుండా చేయగలిగారు. సిద్దిపేటను దేశంలోని అనేక రాష్ట్రాలనుంచి విద్యార్థులు, వివిద రాష్ట్రాల నాయకుడు, అదికారులు సందర్శించి, వాళ్లు ప్రేరణ పొందేవారు. ఆయా రాష్ట్రాలలో సిద్దిపేట నమూనాలో అభివృద్దిని చేసుకున్నారు. అలా సిద్దిపేటను రంగ వల్లిలా సుందరంగా తీర్చిదిద్దిన హరీష్‌రావును ప్రజల నుంచి దూరం చేయడం ఎవరి వల్ల సాధ్యమయ్యేదికాదు. హరీష్‌రావు చేసిన ప్రగతి ఆనవాళు మరో వందేళ్లైనా తుడిచి వేయలేరు. హరీష్‌రావు మీద ప్రజలకు వ్యతిరేకత పెంచలేరు. సిద్దిపేట ప్రజలకు కోటి వరాలు ఇచ్చిన హరీష్‌ను వదులుకోరు. ఏ రాజకీయ పార్టీ మాటలు సిద్దిపేట ప్రజలు వినిపించుకోరు. ఒకప్పుడు సిద్దిపేటలో కేసిఆర్‌ను ఎదిరించిన వారు లేరు.

ఆ తర్వాత హరీష్‌రావు మీద నిలబడేంత స్థాయి ఏ కాంగ్రెస్ నాయకుడికి లేదు. రాజకీయంగా పోటీలో వుండాలన్న ఆలోచనతో తప్ప, హరీష్ రావు మీద నిలబడి గెలుస్తామన్న కలలు ఏ ఒక్కరికీ రావు. అంతలా ప్రజల గుండెల్లో హరీష్‌రావు నిలిచారు. తెల్లారి లేస్తే, నా ప్రజలు , నా ప్రజలు అని తిరిగి వార కష్టాలను దూరం చేసే హరీష్‌రావును ఎవరు వదులుకుంటారు. ప్రత్యర్థులు కూడా రాజకీయంగా ఏదైనా మాట్లాడొచ్చు. కాని వారి మనసుల్లోనూ హరీష్‌రావే వుంటారు. ఎందుకంటే హరీష్‌రావు అంటే మాటల నాయకుడు కాదు. మభ్య పెట్టే నాయకుడు కాదు. ఈ ఐదేళ్లు గడిస్తే చాలు అనుకునే నాయకుడు అసలే కాదు. ఆయన చేతల పాలకుడు. ప్రజలను కడుపులో పెట్టుకొని చూసుకునే సేవకుడు.

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి



Printed, Published & owned by Katta Raghavender Rao, Printed at S.V. Offset Printers, H. No. 4-6-65, S.T. Josephes High School,Kumarpalli Hanamkond, Warangal-01. Telangana State. & Published from, H.No.4-6-65, Opp. S.T. Josephes High School,kumarpalli, Hanamkonda, Warangal -506001. Telangana State.
Editor : Katta Raghavender Rao, RNI No. APTEL / 2005/15537. E-mail : netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999